★ విజయనగరానికి చెందిన ఓ విద్యార్థికి తొలివిడత కౌన్సెలింగ్‌లో విశాఖలోని ఓ మోస్తరు పేరున్న ప్రైవేటు కళాశాలలో సీటు వచ్చింది. రిపోర్టింగ్ చేయడానికి వెళ్తే రూ.500తోపాటు ప్రవేశ రుసుము, సీఆర్టీ, స్టేషనరీ, ఏకరూప దుస్తులు ఇలా రూ.19,500 చెల్లించాలన్నారు. రెండోవిడతకు వెళ్తామని చెప్పి వెనక్కి వచ్చేశారు.

★ జిల్లా సరిహద్దును ఆనుకుని విశాఖ పరిధిలో ఉన్న ఓ కళాశాల.. యాజమాన్య కోటాలో ఈసీఈ సీటుకు తొలుత రూ.1.20 లక్షలుగా ఫీజు నిర్ణయించింది. రెండోవిడత కౌన్సెలింగ్‌లో అనుకున్న కళాశాల రాలేదని స్థానికంగా ఉన్న ఓ విద్యార్థి సీటు కోసం యాజమాన్యాన్ని సంప్రదిస్తే రూ.1.40 లక్షలు చెల్లించాలని, రూ.1.50 లక్షలకు పెరిగినా ఆశ్చర్యపోనక్కర్లేదని చెప్పడంతో కంగుతిన్నాడు.

సీటుకో రేటు.. అదనపు పోటు!

ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలల్లో దందా

ఫీజులు.. ఇతర రుసుముల పేరిట బాదుడు

న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

ఇంజినీరింగ్ విద్యార్థులపై కొన్ని ప్రైవేట్ కళాశాలలు అదనపు ఫీజుల కోసం ఒత్తిడి తెస్తున్నాయి. బిల్డింగ్ ఫండ్, ఏకరూప దుస్తులు, పుస్తకాల పేరిట రూ.20 వేల నుంచి రూ.40 వేల వరకు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఒకప్పుడు సీఆర్టీ (క్యాంపస్ రిక్రూట్ ట్రైనింగ్) పేరిట మొదటి నుంచే డబ్బులు గుంజుతున్నారు.

జేఎన్‌టీయూ గురజాడ పరిధిలో 26 అనుబంధ కళాశాలలున్నాయి. ఉమ్మడి జిల్లాలో ఎక్కువ మంది విద్యార్థులు స్థానికంగా ఉన్న రెండు, విశాఖ సరిహద్దులో ఉన్న మరో రెండు కళాశాలల్లో ప్రవేశాలకు మొగ్గుచూపుతున్నారు. తొలి, రెండో విడతలో దగ్గర కళాశాల, కోరుకున్న బ్రాంచి రానివారు యాజమాన్య కోటా సీట్లను ఆశ్రయిస్తున్నారు. ఇప్పటివరకు డిమాండ్ లేకపోయినా.. కళాశాలలు ఈ కోటాలో ఫీజులు పెంచుతున్నాయి.

అయోమయంలో క్రీడా కోటా అభ్యర్థులు

క్రీడల కోటాలో ఎంపికైన అభ్యర్థులు ఎటూ తేల్చుకోలేని పరిస్థితి. వీరికి జనరల్, సంబంధిత కేటగిరీలో తొలి రెండు విడతల్లో సీట్లు కేటాయించారు. రాష్ట్రంలో క్రీడా కేటగిరీలో 692 మంది సీట్లు పెండింగ్‌లో ఉంచినట్లు ప్రభుత్వం ప్రకటించింది. జనరల్‌లో చేరితే క్రీడా కోటాలో మంచి సీటు కోల్పోతామని భయపడుతున్నారు. దీంతో కొందరు రెండు విడతల్లోనూ చేరకుండా ఉండిపోయిన పరిస్థితి ఉమ్మడి జిల్లాలో నెలకొంది. వీరిలో 274 మంది అర్హత పొందినట్లు సమాచారం.

ధ్రువపత్రాలు తీసుకోకూడదు..

ప్రవేశాల సమయంలో కళాశాలలు ఒరిజినల్ ధ్రువపత్రాలు తీసుకోకూడదు. టీసీ మాత్రమే తీసుకోవాలి. విశ్వవిద్యాలయం ఫీజు మాత్రమే వసూలు చేయాలి. ఇతరత్రా రూపాల్లో వసూలు చేసినట్లు ఫిర్యాదుచేస్తే అధికారికంగా చర్యలు తీసుకుంటాం. కౌన్సెలింగ్ జరిగేవరకు అభ్యర్థులు కళాశాల మారితే డబ్బులు తిరిగి ఇచ్చేయాల్సిందే. కౌన్సెలింగ్ పూర్తయితే ఈ నిబంధనలు వర్తించవు.

– ఆచార్య వి.వి.సుబ్బారావు, ఉపకులపతి, జేఎన్‌టీయూ గురజాడ

మిల్లెట్స్ పిజ్జా.. మీ కోసం సిద్ధం

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: జీవన శైలిలో మార్పులు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో చిరుధాన్యాల(మిల్లెట్స్)తో తయారు చేసే ఆహార పదార్థాలు మేలు చేస్తాయని ఎమ్మెల్యే అదితి గజపతిరాజు అన్నారు. మెప్మా ప్రత్యేక ప్రాజెక్టులో భాగంగా పీఎంఎఫ్ ఎంఈ రుణంతో నగరంలోని ఓ మహిళ ఏర్పాటు చేసిన దుకాణాన్ని ప్రారంభించారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధ్యేయమని.. కుటుంబానికి ఒక వ్యాపారవేత్తను తయారు చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. మెప్మా పీడీ జీవీ చిట్టిరాజు, నగర పాలక సంస్థ ప్రజారోగ్య అధికారి కె.సాంబమూర్తి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పి.సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

కంకర కింకరులు

వంగర మండల కేంద్రంలో అక్రమార్కుల ఆగడాలకు అంతు లేదు. కొండల సమీపంలోని గ్రావెల్‌ను ఇష్టారీతిన తవ్వేస్తున్నారు. గృహ నిర్మాణాలు, రహదారులకు మద్దివలస, సీతారాంపురం తదితర ప్రాంతాలకు తరలించుకుపోతున్నారు. దీంతో కొండలు కనుమరుగవుతున్నాయి. పొక్లెయిన్లు, ట్రాక్టర్ల యజమానులు రాత్రి, పగలు తేడాలేకుండా కొల్లగొడుతున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. మండల కేంద్రంలోనే ఇదంతా జరుగుతున్నా పట్టించుకోవడం లేదని.. ఇప్పటికే దాదాపు కొండలు కరిగిపోయాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు కళ్లు తెరిచి చూడాలని.. ప్రకృతి వనరులను కాపాడాలని కోరుతున్నారు. ఈ విషయం రెవెన్యూ పరిశీలకుడు రామారావు వద్ద ప్రస్తావించగా.. తవ్వకాలకు ఎటువంటి అనుమతులు లేవని, పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, వంగర

కాళ్లరుగుతున్నా.. కష్టాలు కరగడంలే!

పీజీఆర్ఎస్‌కు 207 వినతులు

విజయనగరం అర్బన్, ఉడాకాలనీ, న్యూస్‌టుడే: వృద్ధాప్యంలో ఉన్నాం. పింఛను ఇప్పించండి సారూ అంటూ కొందరు.. ముగ్గురు పిల్లలున్నా తల్లికి వందనం అందలేదని.. కూలి చేస్తూ చదివిస్తున్నానని ఓ తండ్రి.. దివ్యాంగుడిగా మారానని, రావాల్సిన ప్రోత్సాహకాలు అందించాలని ఓ విశ్రాంత ఉద్యోగి.. ఇలా జిల్లా ప్రజలు పలు రకాల సమస్యలతో కలెక్టర్ పీజీఆర్ఎస్‌కు వచ్చారు. మొత్తం 207 అర్జీలు అందాయి. వీటిలో అత్యధికంగా రెవెన్యూశాఖకు 98 వినతులు వచ్చాయి. డీఆర్‌డీఏ 30, పంచాయతీరాజ్ 25, ఇతరశాఖలవి ఉన్నాయి. కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి, ఇన్‌ఛార్జి రెవెన్యూ అధికారి అరుణకుమారి, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి ఇ.మురళీ, ఉప కలెక్టర్లు వెంకటరెడ్డి, సూర్యకళ తదితరులు పాల్గొన్నారు.

తిరుగుతున్నా.. పట్టించుకోండి

విజయనగరం లంకాపట్నానికి చెందిన ఇతని పేరు పి.పైడిరాజు. బ్లడ్ ఇన్ఫెక్షన్‌తో కాలు కోల్పోయి దివ్యాంగుడిగా మారారు. విద్యాశాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసి 2020లో ఉద్యోగ విరమణ పొందారు. నెలకు రూ.20 వేలు తాత్కాలిక పింఛను మాత్రమే వస్తోంది. ఎరియర్స్ బిల్లులు, ఉద్యోగ విరమణ ప్రోత్సాహకాలు, రెగ్యులర్ పింఛను ఇప్పించాలని వినతిపత్రం అందజేశారు. తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని వాపోయారు.

పింఛను ఇప్పించండి సారూ..

రామభద్రపురం గ్రామానికి చెందిన వృద్ధులు పెద్దింటి దాలినాయుడు, చొక్కాపు చిన్నంనాయుడు వ్యవసాయ కూలీలు. నిరుపేదలైన వీరికి ఆధార్ కార్డు ప్రకారం 60 ఏళ్లు ఎప్పుడో నిండిపోయాయి. పనులు చేయలేని పరిస్థితి. పింఛను అందక ఇబ్బంది పడుతున్నామని.. రెండేళ్లుగా తిరుగుతున్నా పట్టించుకోవడంలేదని విన్నవించారు.

చెరువును కప్పేస్తున్నారు..

విజయనగరం అయ్యన్నపేటలో సర్వే నంబరు 96-5లో 6.65 ఎకరాల్లో పడుగు బంద చెరువును ప్రైవేటు వ్యక్తులు అమ్మకానికి ప్రయత్నిస్తున్నారని సైలాడ త్రినాథరావు ఫిర్యాదు చేశారు. వ్యవసాయం చేసుకున్నవారు నష్టపోతారని పేర్కొన్నారు. గడిచిన నెల రోజులుగా రాత్రి సమయాల్లో అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్నారని.. అక్కడ ఉన్న రాయి అమ్ముకుని, చెరువును కప్పేస్తున్నారన్నారు.

తల్లికి వందనం రాలేదు..

రామభద్రపురం మండలం కొండ కెంగువ గ్రామానికి చెందిన పవన్, రోహిత్‌కుమార్, అజయ్ 1, 2, 4 తరగతులు చదువుతున్నారు. ఈ ఏడాది ముగ్గురికీ తల్లికి వందనం రాలేదు. తండ్రి మూలపర్తి పైడిరాజుతో కలిసి పీజీఆర్ఎస్‌కు వచ్చారు. సచివాలయానికి వెళ్తే హౌస్‌హోల్డ్ మ్యాపింగ్, ఇతర వివరాలు సరిగా ఉన్నాయని చెబుతున్నారని పైడిరాజు అంటున్నారు.

భద్రత.. మా బాధ్యత

మాదక ద్రవ్యాల కట్టడికి విభిన్న మార్గాల్లో ముందుకెళ్తున్నామని.. అవగాహన కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యం పెంచుతున్నామని.. డ్రోన్ల సాయంతో నేరాలకు అడ్డుకట్ట వేస్తున్నామని ఎస్పీ ఏఆర్ దామోదర్ తెలిపారు. 'జిల్లావాసుల భద్రత.. మా బాధ్యత' అని చెప్పారు. **'ఈనాడు' ముఖాముఖి**లో పలు అంశాలను ఇలా పంచుకున్నారు.

– ఈనాడు, విజయనగరం

ఎస్పీ ఏఆర్ దామోదర్

ముఖాముఖి

గంజాయి మాట వినిపించకుండా..

జిల్లాలో బాధ్యతలు తీసుకునే సమయానికే గంజాయి నిర్మూలనపై అప్పటి అధికారులు దృష్టిసారించి సంకల్పం పేరుతో కొంతవరకూ మంచి ఫలితాలు సాధించారు. దానికి కొనసాగింపుగా తొలుత అవగాహన కార్యక్రమాలు చేపట్టాం. తాగినా, అమ్మినా జైలుకు వెళతారని హెచ్చరించడంతోపాటు కొందరిపై పీడీ యాక్ట్ కూడా నమోదు చేశాం.

మీతో మీ ఎస్పీ

ఈ కార్యక్రమం ద్వారా మహిళల భద్రతకు ప్రాధాన్యమిస్తున్నాం. ఈ విషయంలో రాజీపడే ప్రసక్తేలేదు. శక్తియాప్ ద్వారా వారికి సాయం చేస్తున్నాం. మహిళలు తమ భద్రతకు ముప్పువాటిల్లితే యాప్‌తోపాటు 100, 112, 181 నంబర్లకు ఫోన్ చేయవచ్చు.

యువ చైతన్యంతో ఏం చేస్తామంటే..

ప్రగతికి యువతే వెన్నెముక. వారు తలచుకుంటే ఏమైనా చేయగలరు. అందుకే యువతతో గ్రామీణ ప్రాంతాల వాసులకు అవగాహన కల్పించాలనుకున్నాం. ఇందులో భాగంగా వచ్చిన ఆలోచనే యువచైతన్యం. ఒక స్టేషన్ పరిధిలో అయిదు నుంచి ఆరుగురు యువతకు పోలీసు శాఖ చేపడుతున్న కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తే వారు ఆయా గ్రామాల్లో మిగిలిన వారిని చైతన్యం చేస్తారు. డెంకాడ మండలంలో దీనిని కొద్దిరోజుల క్రితం ప్రారంభించాం.

లాలింపుగా చెబుతూనే..

మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకు పంపుతున్నాం. దీనివల్ల ఆయా ప్రాంతాల్లో సంబంధిత వ్యక్తులకు ముఖం చెల్లని పరిస్థితి ఏర్పడుతోంది. అటువంటి పని మరెప్పుడూ చేయకూడదనేది మా లక్ష్యం. నెలవారీ మెగా వెహికల్ చెకింగ్ మేళా ఏర్పాటుచేసి జరిమానాలు వేయడం తగ్గించి.. వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నాం. ఒక పక్క లాలింపుగా చెబుతూనే మాట వినని వారి విషయంలో కఠినంగా ఉంటున్నాం.

డ్రోన్ల సేవలు కీలకం

ఇటీవల కాలంలో అన్ని రంగాల్లో డ్రోన్ సేవలు పెరిగాయి. మా పోలీసు శాఖలోనూ వీటి పాత్ర కీలకం. ప్రజా సహకారంతో 10 డ్రోన్లు కొనుగోలు చేశాం. వీటిద్వారా నేరాల నియంత్రణపై దృష్టి పెట్టాం. రాత్రిపూట అసాంఘిక కార్యకలాపాలు జరిగే ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో వీటిని వినియోగించుకుంటున్నాం.

ఘనంగా మిలాద్ ఉన్ నబీ ర్యాలీ

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: నగరంలోని మస్తాన్‌వీధి ముస్లింల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి మిలాద్ ఉన్ నబీ ర్యాలీ నిర్వహించారు. మస్తాన్‌వీధి నుంచి మూడులాంతర్లు, గంటస్తంభం, ఎంఆర్ కళాశాల, గురజాడ అప్పారావు రోడ్డు, కోట మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ.. మతాలకు అతీతంగా ప్రజలంతా ఈ పండగలో పాల్గొంటారన్నారు.

ఆదిభట్ల జీవితాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలి

సంగీత కళాశాలలోని విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఆరాధనోత్సవ సంఘం సభ్యులు

విజయనగరం ఉడాకాలనీ, కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ప్రపంచవ్యాప్తంగా తన హరికథతో తెలుగు పాట.. మాటకు పేరు తెచ్చిన మహోన్నత వ్యక్తి ఆదిభట్ల నారాయణదాసు అని.. ఆయన జీవితాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ అన్నారు. ఆదిభట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయనగరంలోని నారాయణదాసు స్వగృహంలో ఆయన జయంతి ఉత్సవాన్ని సోమవారం ప్రారంభించారు. తెలుగు కళా, సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో నారాయణదాసు చెరగని ముద్ర వేశారని ఫౌండేషన్ అధ్యక్షుడు ఆనంద నారాయణదాసు అన్నారు. ఆదిభట్ల గృహంలో జయంతి నిర్వహించారు. హరికథ భాగవతార్ ఎతిరాజ్, మండపాక రవిని సత్కరించారు. ఆదిభట్ల నారాయణదాసు ఆరాధానోత్సవ సంఘం ఆధ్వర్యంలో నివాళి అర్పించారు.

కళ్లు మూసుకుని ఖజానా కొల్లగొట్టారు!

అడ్డగోలుగా చెల్లించి ఇప్పుడు నోటీసులు

విశ్రాంత ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాల చెల్లింపుల్లో బొబ్బిలి ఖజానా శాఖలో గతంలో పనిచేసిన అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. ఉద్యోగి అర్హతకు మించి అదనపు మొత్తాలు చెల్లించినట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా చెల్లించిన సొమ్మును ఇప్పుడు రికవరీ అంటూ విశ్రాంత ఉద్యోగులకు నోటీసులు జారీ చేస్తున్నారు. వీరిలో కొంతమంది తిరిగి ఇచ్చేందుకు ససేమిరా అనడంతో చేసేది లేక ఖజానా శాఖ అధికారులు పోలీసులకు ఫిర్యాదులు చేస్తున్నారు. కొందరు విశ్రాంత ఉద్యోగులు, అప్పటి ఖజానా శాఖ అధికారులు కుమ్మక్కై మొత్తాలు డ్రా చేశారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

– న్యూస్‌టుడే, బొబ్బిలి

బొబ్బిలి మండల పరిషత్ కార్యాలయంలో ఇంజినీర్‌గా పని చేసి 2023లో ఓ వ్యక్తి ఉద్యోగ విరమణ పొందారు. ఉద్యోగులు సంపాదిత సెలవులు నగదుగా మార్చుకోవచ్చు. సంబంధిత బిల్లులు నాలుగు దఫాలుగా ఇద్దరు ఖజానాధికారుల హయాంలో జారీఅయ్యాయి. వీటిలో రెండు బిల్లులకు సంబంధించి రెండు విడతలుగా ఆయన ఖాతాలో నగదు జమయ్యింది. అదనంగా రూ.2.50 లక్షలు చెల్లించినట్లు విజిలెన్స్‌కు ఫిర్యాదులు వెళ్లడంతో ఖజానా శాఖ అధికారులకు చురకలు పడ్డాయి. సంబంధిత వ్యక్తికి నోటీసు ఇచ్చినా స్పందించకపోవడంతో వారం రోజుల క్రితం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎంపీడీవో రవికుమార్‌కు కూడా నోటీసు ఇచ్చారు. దీంతో చేసేదిలేక ఆ విశ్రాంత ఇంజినీర్ అదనంగా తీసుకున్న రూ.2.50 లక్షలను తిరిగి ఖజానా శాఖకు జమ చేశారు.

వసూలు చేయాల్సింది రూ.కోటి పైచిలుకే..

ట్రెజరీ శాఖ తీరుపై విజి'లెన్స్'

పింఛనుదారుల మరణానంతరం ఖజానా శాఖకు కుటుంబ సభ్యులు వెంటనే సమాచారం ఇవ్వాలి. అలా తెలియజేయకుండా నగదు ఏటీఎంల ద్వారా డ్రా చేస్తున్నారు. ఏడాదికోసారి పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలి. ఆ సమయంలో ఈ లోపాలు బయటపడుతున్నాయి. లైఫ్ సర్టిఫికెట్ సమర్పించకపోవడంతో అధికారులు అనుమానం వచ్చి ఆరా తీశాక పింఛనుదారు చనిపోయినా కుటుంబ సభ్యులు పింఛను తీసుకుంటున్నారని తేలింది. బొబ్బిలి ఉప ఖజానా శాఖ పరిధిలో ఇలా 51 మంది అదనంగా నగదు డ్రా చేశారని తేలింది. వీరి నుంచి రూ.కోటి పైచిలుకు రికవరీ చేయాలని ఉన్నతాధికారులకు నివేదికలు వెళ్లాయి. మృతి చెందిన పెన్షనర్లకు సంబంధించిన కుటుంబ సభ్యుల్లో ఎక్కువ మంది ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నవారే ఉండడం విశేషం. వారికి తెలిసే ఇలా డ్రా చేశారని అధికారులు భావిస్తున్నారు. ఇందులో ఖజానా శాఖాధికారుల నిర్లక్ష్యమూ లేకపోలేదు. ఇవన్నీ ఏడాది కిందట జరిగిన అక్రమాలే. ప్రస్తుతం ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. 'దీనిపై సమగ్ర విచారణ చేపడుతున్నాం. సంబంధిత ఎన్‌జీవో ప్రతినిధులకు సమాచారం ఇచ్చాం. అదనంగా తీసుకున్న మొత్తాలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి చెల్లించాలి' అని బొబ్బిలి ఉప ఖజానా అధికారి వెంకట పద్మనాభం కోరారు.

రైతేరాజు 6లో

14,133 కొత్తగా ఓటు నమోదుకు దరఖాస్తులు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణకు ఆదివారం అర్ధరాత్రితో గడువు ముగిసింది. ఇందులో కొత్తగా ఓటుహక్కు నమోదు కోసం ఫారం-6, అనర్హుల పేర్లు తొలగించడానికి ఫారం-7, పేర్లు, చిరునామాలు ఇతరత్రా మార్పులు చేర్పులకు ఫారం-8 ద్వారా దరఖాస్తులు అందాయి. జిల్లాలో కొత్తగా ఓటు హక్కు నమోదు కోసం 14,133 మంది దరఖాస్తు చేసుకున్నారు. పేర్లు తొలగించడానికి 1,128 దరఖాస్తులు అందాయి. మృతులు, శాశ్వతంగా వలస వెళ్లినవారు, చిరునామాల్లో లేకపోవడం, రెండేసి ఓట్లకు సంబంధించినవారివి ఉన్నాయి. చిరునామా మార్పు, పేర్లలో తప్పులు, చేర్పులు, మార్పులకు సంబంధించి 3,899 దరఖాస్తులు అందినట్లు అధికారులు వెల్లడించారు.

గ్రూప్ -2 ఆఫ్‌లైన్ బ్యాచ్ - సెప్టెంబర్-1(నేడే), 9 AM
ఆన్‌లైన్ క్లాసులు కూడా లభ్యం, గ్రూప్ 1&2
APP- Play Store
RS REDDY INSTITUTE
8374315777
9491601342
గురజాడ లైబ్రరీ ఎదురుగా, బాలాజీ జంక్షన్, విజయనగరం

పుణ్యక్షేత్రాలకు ఐఆర్‌సీటీసీ ప్రత్యేక రైలు

విజయవాడ, న్యూస్‌టుడే: పుణ్యక్షేత్రాలకు వెళ్లే యాత్రికుల సౌకర్యార్థం భారత్ గౌరవ్ టూరిస్ట్ ప్రత్యేక రైలు నడుపుతున్నట్లు ఐఆర్‌సీటీసీ విజయవాడ ప్రాంతీయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. అయోధ్య, కాశీ, బైద్యనాథ్ ధామ్ పేరుతో మొత్తం 10 పగళ్లు, 9 రాత్రులతో గల ఈ ప్యాకేజీలో రైలు అక్టోబరు 24న సికింద్రాబాద్ నుంచి బయల్దేరుతుంది. విజయవాడ, సామర్లకోట, తుని మీదుగా పూరీ జగన్నాథ ఆలయం, కోణార్క్ సూర్య దేవాలయం, బైద్యనాథ్ ఆలయం, వారణాసిలోని కాశీ విశ్వనాథ ఆలయం, కాశీ విశాలాక్షి, అన్నపూర్ణ ఆలయాలు, సాయంత్రం గంగా హారతి, అయోధ్యలో రామజన్మభూమి, హనుమాన్ ఆలయం, సరయూ నది హారతి, ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం తదితర పుణ్యక్షేత్రాలను సందర్శించి రైలు నవంబరు 2వ తేదీన తిరుగు ప్రయాణం అవుతుంది. టీ, టిఫిన్, భోజనం, రవాణా, హోటల్ గదులు, ఇన్సూరెన్స్‌తో కలిపి టికెట్ ధర ఒక్కొక్కరికీ స్లీపర్ తరగతిలో రూ.17 వేలు, థర్డ్ ఏసీలో రూ.26,400, సెకెండ్ ఏసీలో రూ.34,400 ఉంటుంది. వివరాల కోసం ఫోన్ నంబరు 92810 30714లో సంప్రదించాలని కోరారు.

యువ కేంద్రం.. నిర్వహణకు దూరం

న్యూస్‌టుడే, విజయనగరం మయూరి కూడలి

బీటలు వారిన గోడలు.. పెరిగిన పనికిరాని మొక్కలు.. పేరుకే వంటగది ఉన్నా సామగ్రి ఊసేలేదు.. చినుకుపడితే ప్రాంగణమంతా బురద.. నిర్వహణకు దూరంగా మరుగుదొడ్లు.. ఇదీ విజయనగరం కలెక్టరేట్‌కు కూత వేటు దూరం కె.ఎల్.పురంలో ఉన్న నెహ్రూ యూత్ హాస్టల్. ప్రభుత్వం నుంచి ఎటువంటి నిధుల కేటాయింపు లేకపోవడం.. అధికారిక సమావేశాలు నిర్వహించకపోవడం వంటి కారణాలతో ఇలా మిగిలిపోయింది.

బీటలు వారిన గోడ

ఇదీ ఉద్దేశం

కేంద్ర ప్రభుత్వం ప్రతి జిల్లాలో ఓ కేంద్రాన్ని 2010లో అందుబాటులోకి తెచ్చింది. జిల్లాలో యువతకు నైపుణ్య శిక్షణలు ఇవ్వాలని, పలు పరీక్షలు రాయడానికి జిల్లా కేంద్రానికి వచ్చేవారికి వసతి కల్పించాలని, ప్రభుత్వ అధికారిక సమావేశాల నిర్వహణతోపాటు బయట వ్యక్తులు, స్వచ్ఛంద సంస్థల సమావేశాలు, చిన్నచిన్న శుభకార్యాలు వంటివి చేసుకునేందుకు తక్కువ మొత్తానికి అద్దెకివ్వాలని నిర్మించారు.

పేరుకే వంట గది.. సామగ్రి ఉండదు..

ప్రస్తుత దుస్థితి చూసే..

ప్రైవేటు, స్వచ్ఛంద సంస్థలు మినహా ప్రభుత్వ పరంగా ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించకపోవడంతో రెండంతస్తుల విశాల భవనం వెలవెలబోతోంది. ఇందులో సుమారు ఆరుగురు సిబ్బంది ఉంటారు. వీరికి జీతాలు, విద్యుత్తు బిల్లు, భవనం మరమ్మతులు, ఇతర పనులకు మొత్తం నెలకు రూ.50 వేల వరకు ఖర్చవుతోంది. చిన్నచిన్న ప్రైవేట్ కార్యక్రమాల నిర్వహణ ద్వారా వచ్చే ఆదాయంతోనే నడిపిస్తున్నారు.

(c) eenadu

3న పూల్ క్యాంపస్ డ్రైవ్

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: సీతం ఇంజినీరింగ్ కళాశాలలో సెప్టెంబరు 3న ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ పూల్ క్యాంపస్ నియామకాలు జరుగుతాయని కళాశాల యాజమాన్యం సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఇంజినీరింగ్, డిగ్రీ, డిప్లొమా, ఐటీఐ పూర్తిచేసిన వారు అర్హులని, ఇతర వివరాలకు 99267 17999, 99592 92427 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

IN THE HONORABLE COURT OF PRINCIPAL DISTRICT JUDGE AT VIZIANAGARAM
E.P.NO. 155/2025 IN
ARBITRATION AWARD CASE NO: C946876258
BETWEEN
M/s APAC Financial Services Private Limited., Represented by its Letter of Authority Holder ...DHR
AND
Regidi Samba Murthi,
Regidi Laxmi ...Jdr's
SALE OF IMMOVABLE PROPERTY
The General Public/Interested bidders are hereby informed that in the above EP, the below mentioned immovable properties belonging to the Judgment Debtors herein are ordered for sale in an open court auction, the said auction is to be held on Dt.15-09-2026 in the premises of THE HONORABLE PRINCIPAL DISTRICT JUDGE AT VIZIANAGARAM, the scheduled time is from 10.30 AM to 5.00 P.M.
PETITION SCHEDULE OF IMMOVABLE PROPERTY
Vizianagaram District, Cheepurupalli Sub Register Office, Merakakamudiddam Mandal, Yadika Village & Panchayati Grama Kantam Survey No: 48-1, of 423 Sq.Feets with a site Extent of 47 Sq.Yard.Measurements of the House SitesSite Extent of 47 Sq.Yards.The Boundaries of the Schedule Property as Follows: EAST : House of Gudivada Pydithalli, SOUTH : Canal, WEST : Canal, NORTH : CC Road.
D.Hr Value : Rs. 4,00,000/-
Amin Value : Rs. 10,00,000/-
Jdrs Value : Not Furnished
Market Value : Rs. 4,01,850/-
(BY ORDER OF THE COURT)
PETER MARTIN MURIDI, Advocate
Vizianagaram, Cell: 9441567486

షట్టర్లు విరిగి.. గోడలు బీటలువారి

తుప్పలతో పూడుకుపోయిన కల్వర్టు

వేపాడ మండలానికి ప్రధాన సాగునీటి వనరుగా ఉన్న ఆతవ ఛానల్ మరమ్మతులకు గురైంది. వర్షం నీరు ప్రవహించే మారిక గెడ్డకు అడ్డుగా.. వల్లంపూడి-ఆతవ గ్రామాల మధ్య ఆనకట్టగా బ్రిటిష్ కాలంలో దీన్ని నిర్మించారు. ఇక్కడి నుంచి ఆకులసీతంపేట, సింగరాయి, జగ్గయ్యపేట, అరిగిపాలెం, సోంపురం చెరువుల్లోకి నీటిని మళ్లిస్తున్నారు. ఛానల్‌కు అమర్చిన ఇనుప షట్టర్లు పూర్తిగా మరమ్మతులకు గురయ్యాయి. సింగరాయి కోమటి, ఊర, కిత్తన్న, దెబ్బన్న చెరువులకు, ధర్మసాగర్‌కు నీటిని మళ్లించే మదుములు తుప్పలతో పూడుకుపోయాయి. రిటర్నింగ్ వాల్స్‌కు బీటలు ఏర్పడ్డాయి. దీనిపై నీటిపారుదల శాఖ ఏఈ హేమకుమార్‌ను వివరణ కోరగా.. ఆతవ ఛానల్ మరమ్మతులకు ప్రతిపాదించామని, నిధులు మంజూరైతే పనులు చేపడతామన్నారు.

– న్యూస్‌టుడే, వేపాడ

మరమ్మతులకు గురైన ఆతవ ఛానల్ షట్టర్

Maharajah's College (Autonomous)
VIZIANAGARAM, ANDHRA PRADESH
Affiliated to Andhra University, Accredited by NAAC with B Grade, Recognized by UGC under 2(f) and 12(B) Sections
Estd: 1879
Web: www.mracollegevzm.com Email: principalmrac@gmail.com
Contact No: 94916 00623
WALK-IN-INTERVIEW FOR FACULTY
All the eligible candidates are requested to attend the Walk-in-Interview for the following post with Original Certificates and one set of Xerox copies of qualification certificates with Aadhaar and PAN Cards on 07-09-2026 at 10.00 AM at MANSAS Office, Fort, Vizianagaram.

Designation	Specialisation	Eligibility
Assistant Professor	Microbiology/equivalent relevant Life Science discipline.	A minimum of 55% marks in Post-Graduation from a recognized university with CSIR/ICAR-NET/APSET/Ph.D.

Interested candidates can email their resume with relevant documents to principalmrac@gmail.com on or before 05-09-2026 and attend the Interview on 07-09-2026. Salary as per norms.
The management has the right to fill or not to fill the above posts and also to cancel the advertisement, if suitable applications are not available.
PRINCIPAL CORRESPONDENT

మంత్రి లోకేశ్‌కు ఘన స్వాగతం

లోకేశ్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న హోంమంత్రి, నాయకులు

డెంకాడ (భోగాపురం), న్యూస్‌టుడే: విశాఖపట్నంలోని జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు సోమవారం భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న మంత్రి నారా లోకేశ్‌కు తెదేపా నాయకులు ఘన స్వాగతం పలికారు. హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, విజయనగరం, విశాఖ ఎంపీలు కలిశెట్టి అప్పలనాయుడు, భరత్, విజయనగరం తెదేపా పార్లమెంటరీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున, విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతి రాజు, మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు తదితరులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో భోగాపురం చేరుకున్న లోకేశ్ రోడ్డు మార్గంలో విశాఖ వెళ్లారు.

CAUTION NOTICE
The General Public is hereby informed that our client Ultra Corpotech Private Limited, a company incorporated under the Companies Act, 1956, having its registered office at Gat No. 854 to 863 and 776, Nighoje-Kuruli Road, Nighoje, Pune, Maharashtra-410 501 has entered into a Memorandum of Understanding dt. 11-08-2026 with M/s. Chaganti Developers, a partnership firm having its registered office, Pedawaltair, Visakhapatnam-530017, for acquisition of the plots more fully described in the Schedule hereunder, forming part of the approved layout "Punyagiri Township", L.P.No.47/2025/1167/VMRDA/DPMS, RERA No. P02300066406, situated at Srungavarapukota Mandal, Vizianagaram District, Andhra Pradesh. Pursuant to the said MOU, our client has already paid part of the advance consideration to the Developers towards the acquisition of the subject plots.
Therefore, the General Public are hereby called upon to submit any objections, claims, rights, or interests in respect of the above property directly to the undersigned in writing within **10 days** from the date of publication of this notice, along with original supporting documents. Failing such notification, it shall be presumed that the property is free from encumbrances, and our client shall proceed with the transaction under the aforesaid MOU. Thereafter, no claim or objection(s) shall bind our client or the property, and any person having a right or claim shall be deemed to have waived the same.
SCHEDULE OF PROPERTY
Total land admeasuring 3,325.64 Sq. Yds, comprised of Approved Plots bearing Nos. 1, 2, 14, 15, 16, 17, 29, 30, 31, 32, 46, 47, 48 and 49 forming part of the approved layout "Punyagiri Township" (L.P No.47/2025), situated at Survey No.48/1, Cheedipalem Village, Srungavarapukota Mandal, Vizianagaram District, Andhra Pradesh.
YNS LAW CHAMBERS
Y.N. SRINIVAS, Advocate & Spl. Public Prosecutor (Govt. of India)
Y. SRI LAKHSMI, Advocate
Flat No. 304 & 305, Sanjana Residency, Facor Layout, Waltair Uplands Visakhapatnam. A.P. Ph. 0891-2764495, Mob. 9849664495

చికెన్ ధరలు

రకం (కిలో రూ.ల్లో..)	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	140	250	260

రైతేరాజు

పందిరిపై కాసుల పంట

సతివాడలో ఆశాజనకంగా బీర సాగు

భామిని, న్యూస్‌టుడే: సంప్రదాయ పంటల సాగుతో ఆరుగాలం శ్రమించినా ఏమీ మిగలకపోవడంతో రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారిస్తున్నారు. తనకున్న వ్యవసాయ భూమిని కూరగాయల సాగుకు వినియోగిస్తూ మంచి ఆదాయాన్ని గడిస్తున్నారు భామిని మండలం సతివాడ గ్రామానికి చెందిన దామోధర వైకుంఠరావు. ఎకరా విస్తీర్ణంలో ఆకు కూరలు, బెండతో పాటు పందిరి బీర సాగు చేస్తున్నారు. ఏడాది పొడవునా కూరగాయలు సాగు చేసి మెరుగైన దిగుబడి సాధిస్తూ పలువురు రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు, సలహాల మేరకు నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకొంటున్నారు. వరితో పోల్చితే కూరగాయల సాగుకు తక్కువ ఖర్చు కావడమే కాకుండా మంచి ఆదాయం సమకూరుతుందని చెబుతున్నారు.

తెగుళ్లు - సస్యరక్షణ: బీరలో ఎక్కువగా బూజు, ఆకుమచ్చ తెగుళ్లు వ్యాపిస్తాయి. ఆకు అడుగు భాగంలో బూజు ఉండటంతో పాటు పైన పసుపు రంగు మచ్చలు ఏర్పడతాయి. వీటి నివారణకు బాగా పులిసిన మజ్జిగ, ఇంగువ ద్రావణంలో కలిపి పది రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి. ఆకుమచ్చ తెగులు వచ్చినప్పుడు ఆకులపై సన్నని గుండ్రని మచ్చలు ఏర్పడతాయి. దీన్ని అరికట్టేందుకు 3 గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్‌ను లీటరు నీటిలో కలిపి పది రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలి. వైరస్ వచ్చిందంటే ఆకులపై పసుపు రంగు చారలు ఏర్పడతాయి. ఐదు శాతం వేప కషాయం లేదా ఐదు శాతం వావిలాకు కషాయం లేదా నీమాస్త్రం పంటపై వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేస్తే వైరస్ తెగులు నశిస్తుంది.

ఖర్చు - రాబడి: 'పందిరి వేసేందుకు సిమెంట్ స్తంభాలు, ఇనుప తీగలు అల్లేందుకు ఉద్యాన శాఖ అధికారులు ఎకరాకు రూ.18,500లు చొప్పున ఆర్థిక సాయం చేశారు. వీటివల్ల అధిక దిగుబడితో పాటు నాణ్యమైన కాయలు వస్తాయి. ఇప్పటివరకు సుమారు 30 క్వింటాల వరకు విక్రయించాను. ప్రస్తుతం కేజీ ధర రూ.30 వరకు ఉంది. ఎకరానికి కూలీల ఖర్చు, విత్తనాలు, సేంద్రియ ఎరువులకు సుమారుగా రూ.15 వేల వరకు ఖర్చు అవుతుంది. ఈ సీజన్‌లో సుమారు రూ.75 వేల వరకు ఆదాయం వస్తుంది' అని వైకుంఠరావు తెలిపారు.

ఫోన్ కొట్టు.. సలహా పొందు

ఖరీఫ్‌లో సాగువుతున్న వరి, పత్తి, మొక్కజొన్న, వేరుసెనగ, ఆయిల్ ఫామ్‌లో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు, ఎరువులు, యాజమాన్య పద్ధతులు వంటి సలహాలకు 88860 24050 నంబరును సంప్రదించాలని రస్తాకుంటుబాయి కేవీకే శాస్త్రవేత్త డా.అనంతవిహారి తెలిపారు.

కూరగాయల సాగుతో ఆదాయం..!

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: కూరగాయల సాగుపై ప్రత్యేక దృష్టి సారించి, సస్యరక్షణ చర్యలు చేపడితే ఆదాయం పొందవచ్చునని విజయనగరం జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త **డా.తేజేశ్వరరావు** తెలిపారు. రైతుల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

ప్రశ్న: కాలీఫ్లవర్ మొక్కల్లో బూడిద రంగు మచ్చలు వస్తే ఏమి చేయాలి?
– కె.తిరుపతి, ఆరికతోట

సమాధానం: వీటి నివారణకు లీటరు నీటిలో బ్లైటెక్స్ 3 గ్రాములు కలిపి పిచికారీ చేయాలి. నాటిన 30, 60, 90వ రోజుల్లో ఎకరాకు 40 కిలోల పొటాష్, 30 కిలోల యూరియా చొప్పున వేయాలి.

ప్రశ్న: బెండలో కాయతొలుచు పురుగు సోకుతోంది. ఏ మందులు వాడాలి?
– సురేష్‌కుమార్, కల్లికోట

సమాధానం: ఈ తెగులు నివారణకు లీటరు నీటిలో క్వినాల్‌ఫాస్ 0.05 శాతం మందును కలిపి పిచికారీ చేయాలి.

భూసారం పెంచి.. సజీవంగా ఉంచి

కంపోస్టు పిట్

బొండపల్లి, న్యూస్‌టుడే: అధిక దిగుబడుల సాధనే ధ్యేయంగా సాగుతున్న ప్రస్తుత వ్యవసాయ పద్ధతులతో భూములు సారాన్ని కోల్పోయి నిర్జీవంగా మారుతున్నాయి. నాణ్యమైన దిగుబడులు కన్నా గుమ్మరించే రసాయనాలే పంటల్లో అధికంగా ఉంటున్నాయి. ఈ సమయంలో భూసారాన్ని పెంచి భూములను పరిరక్షించాలంటే సేంద్రియ వ్యవసాయం తప్పనిసరి. సేంద్రియ ఎరువు అంటే కేవలం పశువుల పేడ మాత్రమే కాదు కలుపు మొక్కలు, చెరకు ఆకులు, వేరుశెనగ పొట్టు మొదలైనవి కుళ్లేలా చేసి కంపోస్టు తయారు చేసి సేంద్రియ ఎరువుగా వాడవచ్చు. పిల్లలకు తల్లి పాలు ఎలాంటివో నేలకు కంపోస్టు ఎరువు కూడా అలాంటిదే. పంటకు పుష్కలంగా కంపోస్టు ఎరువు వాడినట్లయితే రసాయనాలు లేని ఆరోగ్యకరమైన పంటలను పండించవచ్చునని చెబుతున్నారు బొండపల్లి మండల వ్యవసాయాధికారిణి ఆర్.రేఖ. కంపోస్టు ఎరువు తయారీ విధానాన్ని ఆమె తెలియజేశారు. ● కంపోస్టు ఎరువు కోసం ముందుగా 2 మీటర్ల వెడల్పు, 1 మీటరు లోతు ఉండేలా గుంతలు తవ్వుకోవాలి. ఒక్కో గుంతకు మధ్య 12 అడుగులు స్థలం వదిలినట్లయితే తిరిగి ఆ ఎరువు తీసుకునేందుకు అనుకూలంగా ఉంటుంది. ● సేకరించిన వ్యర్థాలను గుంతలో ఒక అడుగు మందము వరకు వేసి పేడ నీరు లేదా పశువుల మూత్రంతో పూర్తిగా తడిచేటట్లు చూడాలి. దీనిపై బూడిద లేదా సూపర్ ఫాస్పేట్ చల్లాలి. మూడు నెలల తర్వాత ఎరువు బయటకు తీసి శంఖం ఆకారంలో పోసి ఆ తర్వాత పొలంలో చల్లుకోవాలి. ● కంపోస్టు ఎరువును భూమిలో వేసి కలియ దున్నడం వల్ల భూసారం పెరుగుతుంది. నేల గుల్లబారి నీటిని ఎక్కువగా నిల్వ చేసుకొంటుంది. తద్వారా భూమిలోకి మొక్క వేళ్లు బాగా వ్యాప్తి చెంది సూక్ష్మ పోషకాలను పీల్చుకుంటాయి. ● కంపోస్టు ఎరువు వేసి పండించిన కూరగాయలు, పండ్లు రుచిగా ఉండటంతో పాటు ఎక్కువ రోజులు నిల్వ ఉంటాయి.

తెల్ల బంగారానికి తెగుళ్ల బెడద

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: తెల్ల బంగారానికి ఇటీవల పురుగులు ఆశించి పైరు ఎదుగుదల, దిగుబడిని దెబ్బతీస్తున్నాయి. పత్తిలో రసం పీల్చే పురుగులు ఆకుల అడుగు భాగంలో గుడ్లు పెడతాయి. ఈ పురుగులు రసం పీల్చడంతో ఆకులన్నీ ఎండిపోతాయి. పంటలో పేనుబంక ఆశించిన మొక్కలు 10 నుంచి 20 శాతం ఉన్నా, పచ్చ, తెల్లదోమలు ఆకుపై రెండు నుంచి ఆరు కనిపించినా, తామర పురుగులు మొక్కకు 10 ఉన్నట్లయితే తగిన యాజమాన్యం చర్యలు చేపట్టాలని రస్తాకుంటుబాయి కేవీకే సస్యరక్షణ విభాగం శాస్త్రవేత్త డా.జి.అమృతవీణ సూచించారు. వీటి నివారణకు ఇమిడాక్లోరోపిడ్ 17.9 ఎస్ఎల్ 0.4 మి.లీ లేదా ఎసిటామిప్రైడ్ 20 ఎస్‌పీ 0.2 గ్రాములు లేదా థయోమిథాక్సమ్ 25 డబ్ల్యూజీ 0.2 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని తెలిపారు.

పరుగు పెట్టారు.. పతకం పట్టారు

● అమరావతి ఛాంపియన్‌షిప్‌లో అమ్మాయిల సత్తా

న్యూస్‌టుడే– విజయనగరం బాబామెట్ట

అమ్మాయిలు ఆటల్లో సత్తాచాటుతున్నారు. అబ్బాయిలకు తక్కువేంకాదని నిరూపిస్తున్నారు. పోటీ ఏదైనా.. జరిగేది ఎక్కడైనా.. వెనకడుగు వేయడంలేదు. ఉన్నత చదువులు చదువుతూనే క్రీడల్లో ప్రతిభ కనబర్చుతున్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో పతకాల పంట పండిస్తున్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ముందుకు సాగుతున్నారు. ఇటీవల తిరుపతిలో జరిగిన రాష్ట్రస్థాయి అమరావతి ఛాంపియన్‌షిప్ పోటీల్లో 4X100 రిలే పరుగులో రజతం కైవసం చేసుకున్నారు. జిల్లాకు గుర్తింపు తీసుకొచ్చారు.

యశోద మెరుపు..

డెంకాడ మండలం బేతనాపల్లికి చెందిన యశోద ఎంఆర్ కళాశాలలో డిగ్రీ చదువుతోంది. తల్లిదండ్రులు రాధ, ఆదినారాయణ వ్యవసాయ పనులు చేస్తుంటారు. యశోద పరుగు పోటీల్లో సత్తాచాటుతోంది. ఆల్ ఇండియా యూనివర్సిటీ క్రీడల్లో ఏయూ తరఫున హాజరైంది. గతంలో అండర్-19 స్కూల్‌గేమ్స్ పోటీల్లో కర్నూలు, ఏలూరు తదితర ప్రాంతాల్లో జరిగిన రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో రెండు బంగారు, రెండు రజత పతకాలు సాధించింది.

అథ్లెటిక్స్‌లో రాణింపు..

పార్వతీపురం మన్యం జిల్లా దుగ్గి గ్రామానికి చెందిన **శరణ్య** పార్వతీపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతోంది. చిన్నతనం నుంచి గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో చదువుతూ రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడల్లో సుమారు 9 పతకాలు కైవసం చేసుకుంది. తల్లిదండ్రులు నాగమణి, నాగరాజు వ్యవసాయ కూలీలు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే. పాఠశాలస్థాయి నుంచి ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో అథ్లెటిక్స్‌లో రాణిస్తోంది.

బంగారు పతకాల నీలిమ..

సంతకవిటి మండలం మందరాడకు చెందిన నీలిమ విజయనగరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతోంది. రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో రాణిస్తోంది. గతంలో రాష్ట్రస్థాయిలో అండర్- 14, 20 కేటగిరీల్లో బంగారు పతకాలు సాధించి.. మహారాష్ట్రలో జరిగిన జాతీయస్థాయి క్రీడల్లో ప్రతిభ చూపింది.

తండ్రి పోత్సాహం..

విజయనగరం మండలం కొత్త ధర్మపురికి చెందిన **జి.బిందుమాధవి** చింతలవలస ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో మూడో ఏడాది బీటెక్ చదువుతోంది. తండ్రి అప్పలరాజు ఆటో నడుపుతూ.. చిన్నతనం నుంచే ఆటల్లో ప్రోత్సహించారు. ఈమె ఇటీవల తిరుపతిలో జరిగిన అమరావతి ఛాంపియన్‌షిప్‌లో రిలే పరుగు, 800 మీటర్లు, 3 కిలోమీటర్ల పరుగులో పాల్గొని పతకాలు సాధించింది. రెండుసార్లు బెంగళూరు, బాపట్లలో జరిగిన జాతీయస్థాయి పోటీలకు హాజరైంది.

25.75 ఎకరాలు.. రూ.9.15 కోట్లు

● ఎంఎస్‌ఎంఈ పార్కుకు భూముల స్వాధీనానికి ఉత్తర్వులు

గరివిడి, న్యూస్‌టుడే: గరివిడి మండలం కాపుశంభాంలో ప్రతిపాదిత ఎంఎస్‌ఎంఈ పార్కు ఏర్పాటుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియలో కీలక దశ పూర్తయింది. గుర్తించిన 25.75 ఎకరాల అసైన్డ్ భూమిని స్వాధీనం చేసుకునేందుకు అనుమతిస్తూ కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కాపుశంభాం రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్లు 1-1పీ, 1/3, 1/4లోని భూమిని సేకరిస్తున్నారు. ఈ మొత్తం భూమి, అందులో ఉన్న చెట్లకు సంబంధించి మొత్తం రూ.9.15 కోట్లు పరిహారం చెల్లించేందుకు ఏపీఐఐసీ నిధులు మంజూరు చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

రూ.26.60 లక్షల చొప్పున పరిహారం

పార్కు కోసం గుర్తించిన అసైన్డ్ భూములకు ఎకరాకు రూ.26.60 లక్షల చొప్పున పరిహారం లెక్కించారు. దీనికి అదనంగా ఆయా భూముల్లోని చెట్లకు పరిహారం కలిపి 12 మందికి చెల్లించనున్నారు. నిబంధనల ప్రకారం పరిహారం చెల్లింపులు పూర్తయిన తర్వాత భూములను స్వాధీనం చేసుకోవాలని కలెక్టర్ నుంచి ఆదేశాలు వచ్చాయని గరివిడి తహసీల్దార్ సీహెచ్ బంగార్రాజు తెలిపారు. స్వాధీనం చేసుకుని ఏపీఐఐసీ జోనల్ మేనేజర్‌కు అప్పగిస్తామని చెప్పారు.

ఫుట్‌బాల్ పోటీల్లో తృతీయ స్థానం

జ్ఞాపిక అందుకుంటున్న విజయనగరం జట్టు

మైలవరం, న్యూస్‌టుడే : ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండల కేంద్రంలోని లకిరెడ్డి హనిమిరెడ్డి ఆట స్థలంలో రాధిక ఛారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహకారంతో ఏపీ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పురుషుల ఫుట్‌బాల్ పోటీలు సోమవారంతో ముగిశాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు కోటగిరి శ్రీధర్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. మూడో స్థానం కోసం జరిగిన పోరులో విజయనగరం 4-2తో తూర్పు గోదావరిపై గెలిచింది.

జిల్లాకు జాతీయస్థాయిలో గుర్తింపు

శ్రీనివాసరావును అభినందిస్తున్న కలెక్టర్

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల పథకం (పీఎంఎఫ్‌ఎంఈ) అమలులో జిల్లాకు జాతీయస్థాయిలో గుర్తింపు లభించింది. దీనికి కృషిచేస్తున్న డీఆర్పీ(జిల్లా రిసోర్స్ పర్సన్) నెయ్యిగాపుల శ్రీనివాసరావు జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారు. ఇటీవల దిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం శ్రీనివాసరావును కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి అభినందించారు. జిల్లాలో ఆహారశుద్ధి రంగం విస్తరణ, పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం అందించడం ద్వారా ఉపాధి అవకాశాలు పెంచే దిశగా కృషి చేయాలని సూచించారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి కె.చిట్టిబాబు పాల్గొన్నారు.

ఉద్యోగ శిక్షణకు ఐటీఐ విద్యార్థులు

సాలూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ విద్యార్థులు 62 మంది ఉద్యోగ శిక్షణకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ శ్రీనివాసాచారి, ట్రైనింగ్ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. తెలంగాణలో అనన్య కంపెనీ గ్రూపునకు చెందిన పలు సంస్థల్లో వీరికి మూడు నెలలపాటు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ మేరకు కంపెనీ సమకూర్చిన బస్సుల్లో విద్యార్థులను పంపించారు.

ఉరేసుకుని యువతి బలవన్మరణం

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: ఉరేసుకొని యువతి బలవన్మరణానికి పాల్పడిన ఘటన సోమవారం నగరంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం.. పువ్వాడ పాఠశాల సమీపంలోని ఓ అపార్టుమెంట్‌లో ఓ వ్యక్తి కుటుంబ సభ్యులతో కలిసి నివాసముంటున్నారు. బంగారం పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరి చిన్న కుమార్తె (21) ఇంజినీరింగ్ మూడో ఏడాది చదువుతోంది. ఏం జరిగిందో తెలియదుగానీ సోమవారం రాత్రి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులకు సమాచారం అందడంతో మృతదేహాన్ని మహారాజా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. బాధితుల నుంచి ఎటువంటి ఫిర్యాదు అందకపోవడంతో కేసు నమోదు చేయలేదని రెండో పట్టణ సీఐ టి.శ్రీనివాసరావు వెల్లడించారు. వివరాలు సేకరిస్తున్నామని పేర్కొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

డెంకాడ, న్యూస్‌టుడే: డెంకాడ మండలం పెదతాడివాడ పంచాయతీ ఊడికలపేట కాలనీలో నివాసముంటున్న సిరిగిడి జనార్దన్(53) కొన్నేళ్లుగా పక్షవాతంతో బాధపడుతున్నారు. దీంతో తీవ్ర మనస్తాపం చెంది గత నెల 25న విష ద్రావణం తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చికిత్స నిమిత్తం అతన్ని కుటుంబ సభ్యులు విజయనగరంలోని జిల్లా కేంద్రాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి సోదరుడు నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మహిళా ఏఎస్సై రాజ్యలక్ష్మి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అవకాశాలను అందిపుచ్చుకోవాలి

ఉద్యోగాలకు ఎంపికైన వారితో కంపెనీల ప్రతినిధులు, అధ్యాపకులు

సాలూరు, న్యూస్‌టుడే: డిగ్రీ, పీజీ కోర్సులు పూర్తయ్యేలోగా ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్న మెగా జాబ్‌మేళాలో పాల్గొని ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకోవాలని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ విష్ణుమూర్తి సూచించారు. సోమవారం కళాశాలలో జవహర్ నాలెడ్జ్ సెంటర్, నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి 202 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 15 కంపెనీల ప్రతినిధులు హాజరై, 101 మందిని ఎంపిక చేశారు. వీరికి నియామకపత్రాలు అందజేశారు. జిల్లా ఉపాధి అధికారి సుబ్బిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

EENADU Classifieds

FINANCIAL SERVICES
మా ప్రైవేట్‌ఫైనాన్స్‌ద్వారా తక్కువ వడ్డీకి పొలాలు స్థలాలు ఇళ్ల ప్లాట్లు ఫ్యాక్టరీస్ స్కూల్స్/కాలేజిలు స్థిరాస్తులపై లోన్స్/టేకోవర్‌లోన్స్ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్ కలదు. (బ్యాంక్‌లోన్స్ ఉన్నా ఇవ్వబడును) నోబ్రోకర్/నోసిబిల్ వైజాగ్. 7075368585.

REAL ESTATE

FLAT FOR SALE
East facing 1000sft flats for sale at Dharmapuri Road, vzm offer price: 23 lakhs. contact: 9440158567
1030 Sft. 2 BHK, S/F, 1st floor (203), Lakshmi Ganapati Housing Complex, Sainadh Colony, VZM ✆ 9000708930.
రెడీ టు ఆక్యుపై, పాల్‌నగర్‌లో 2BHK E/F, 1350Sft కుమిలిరోడ్‌లో 950Sft 2BHK అన్నివసతులతో అమ్మకం. ✆ 7989326965, 8142903150

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

PLOT FOR SALE
Vuda colony 63 sq.yds S/F Site for sale and 1150 sft E/F. flat for sale at Ayyakoneru, South gattu. Ph: 9440158567
Vizianagaram to 5 KM Towards Gantyada NH5 16E Road Facing 1000 & 1200 Sq. Yds Land for Sale. Contact : 9494310313.

COMMERCIAL SPACE FOR SALE
పూల్ బాగ్ మెయిన్ రోడ్డును ఆనుకొని నిర్మించనున్న1600sft & 3000sft E/S corner కమర్షియల్ ప్రాపర్టీ అమ్మకమునకు కలదు. ✆ 9859161999

SHOP FOR SALE
VZM టౌన్ కాంటోవీధి, పట్నాయక్ హాస్పిటల్ రోడ్డు, బాలాజీ మార్కెట్ 3రోడ్లు జం|| పొ||37x31వె||, 2షాపులు, ఇల్లు అమ్మకానికి. ✆ 9492444480, 9441416839

PROPERTY FOR SALE
విజయనగరం సిటీ పరిధిలో ప్రైమ్ లొకాలిటీలో మేము నిర్మించబోవుచున్న కమర్షియల్ మరియు సెమీ కమర్షియల్ అపార్ట్‌మెంట్‌లో ఇన్వెస్ట్‌మెంట్ చేసేవారు కావలెను. తగిన సెక్యూరిటీ మరియు ప్రాఫిట్ ఇవ్వగలము ఫోన్: 9440158567.

TO LET

COMMERCIAL
Commercial space for rent at Ring Road beside PSR School, Vizianagaram. contact: 7995588192

JOBS
Sales Executives(M), Computer Operator (M or F) Good salary and Incentives for a new showroom at Dasannapeta. C:9603849183.
సర్వీస్ మెకానిక్స్ / సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. టూ వీలర్ షోరూం టెన్త్ to డిగ్రీ జీతం: 14,000 వరకు కోనాడ జం|| పూసపాటిరేగ, VZM ✆ 9392542348
పైడి భీమవరం - వైజాగ్ -hydలో BSc & MSc కెమిస్ట్రీ, Mఫార్మసీ, Dph, Bph, డిప్లొమా, బీటెక్, ITI సూపర్‌వైజర్స్ జీ: 18K-25K. ✆ 88863 65167
ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్, బ్యాంక్, రైల్వే ఇతర ప్రభుత్వ ఉద్యోగాల కొరకు ఉచిత శిక్షణ, ఉచిత హాస్టల్ ముందుగా ఎటువంటి ఫీజు లేదు, అర్హతః 10th- డిగ్రీ, క్రిష్టియన్ డిఫెన్స్ అకాడమి, వైజాగ్. Ph: 9121232329.

SECURITY GUARDS
వైజాగ్‌సిటీ, పైడిభీమవరం, తగరపువలసలో పనిచేయుటకు సెక్యూరిటీ స్టాఫ్, జీతం: 20,000/- to 30,000/- రూమ్, భోజనం కలదు. ✆ 6300071128.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

(c) eenadu

బొబ్బిలి

•బొబ్బిలి •రాజాం •గజపతినగరం •చీపురుపల్లి

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)
బొబ్బిలి - 80085 74367
గజపతినగరం - 80085 74332
రాజాం - 80085 74308
గరివిడి - 80085 74348

? రాజాం మండలం గడ్డిముడిదాం గ్రామం వద్ద రహదారి పక్కన చెత్తను పారబోస్తున్నారు. - **స్థానికులు** ❖ చెత్తను తొలగింపజేస్తాం. - **ఆనందరావు, ఎంపీడీవో, రాజా** – న్యూస్‌టుడే, రాజాం గ్రామీణం

? రామభద్రపురం మారుతీకాలనీలోని పలు వీధుల్లో విద్యుత్తు దీపాలు మరమ్మతులకు గురయ్యాయి. రాత్రుళ్లు తీవ్ర అంధకారం అలముకుంటోంది. - **స్థానికులు** ❖ దీపాలు బాగు చేయడానికి చర్యలు తీసుకుంటాం. - **శ్రీనివాసరావు, ఈవో.** – న్యూస్‌టుడే, రామభద్రపురం

? పెదమజ్జిపాలెం సచివాలయానికి ఆనుకొని తుప్పలు పేరుకుపోవడంతో అవస్థలు పడుతున్నాం. - **స్థానికులు** ❖ తుప్పలు తొలగించేలా చర్యలు చేపడతాం. - **విజయ్‌కుమార్, డిప్యూటీ ఎంపీడీవో** – న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

? నరవ గ్రామంలో రైతు సేవా కేంద్రం నిర్మాణం కేవలం గోతులకే పరిమితమైంది. - **గ్రామస్థులు** ❖ అసంపూర్తి నిర్మాణాలపై ఉన్నతాధికారులకు నివేదించాం. - **కృష్ణమూర్తి, పీఆర్ ఏఈ** – న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

పోలింగ్ కేంద్రాల పరిశీలన

మెరకముడిదాం, న్యూస్‌టుడే: మెరకముడిదాం పోలింగ్ కేంద్రాన్ని నియోజకవర్గం సహాయ ఎన్నికల అధికారి(ఏఈఆర్వో) సుధాకర్ సోమవారం పరిశీలించారు. విద్యుత్తు, మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్లను తనిఖీ చేశారు. అలాగే మండలంలోని 29 గ్రామ పంచాయతీల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈవోపీఆర్‌డీ శ్రీరాములనాయుడు, స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలని ఆందోళన

గజపతినగరం, న్యూస్‌టుడే: గ్రామాల్లో పని చేస్తున్న తమకు వేతనాలు పెంచాలని కోరుతూ హరితరాయబారులు గజపతినగరం జాతీయ రహదారి వద్ద సోమవారం నిరసన తెలిపారు. జీతాల బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబరు 2, 3 తేదీల్లో కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించనున్న 36 గంటల నిరసన కార్యక్రమానికి హాజరుకావాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు వి.లక్ష్మి పిలుపునిచ్చారు. కార్మిక సంఘం నాయకులు కనకరాజు, నాగేశ్వరరావు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

పదేపదే కేటాయింపు.. పనులేమో మందగింపు

బొబ్బిలి, న్యూస్‌టుడే: పురపాలికలో పలు పనులకు పూర్తి స్థాయిలో అధికారులు నిధులు కేటాయించడం లేదు. అరకొరగా విడుదల చేయడంతో అసంపూర్తిగా పనులు నిలిచిపోతున్నాయి. దీంతో ఆయా పనులకు మళ్లీ నిధులు కేటాయింపుతో పురపాలికపై అదనపు భారం పడుతోంది. అనాలోచిత నిర్ణయాలతో నిధులు దుబారా అవుతున్నాయి. ఒక పనికి ఎంత నిధులు ఖర్చు అవుతాయో సమగ్ర అంచనాలు రూపొందించి టెండర్లు ద్వారా పనులు పూర్తి చేయాలి. పురపాలికలో అన్నీ అరకొరగానే ఉంటున్నాయి. మళ్లీ వాటికి అంచనాలు తయారు చేసి పనులు చేపట్టడం ఓ తంతుగా మారుతోంది.

పదేళ్లుగా పూర్తికాని వాకింగ్ ట్రాక్

పట్టణంలోని రాణీమల్లమ్మ దేవి పార్కు చుట్టూ గట్టును పటిష్ఠ పరిచి వాకింగ్ ట్రాక్‌గా మార్చే పనులు పదేళ్లుగా అసంపూర్తిగానే ఉన్నాయి. అప్పట్లో రూ.10 లక్షల నిధులు కేటాయించారు. నిధులు చాలవని సగంలో వదిలేశారు. ఏడాది కిందట మళ్లీ సుమారు రూ.7 లక్షలు విడుదల చేశారు. రాతిపనివారి వీధి వైపు కల్వర్టులు, ఆలయం వైపు రక్షణ గోడ పటిష్ఠం చేసే పనులు చేపట్టారు. అయినా వాకింగ్ ట్రాక్‌కు రూపు రాలేదు. నిధులు ఖర్చు చేస్తున్నా ప్రయోజనం లేని పరిస్థితి. తాజాగా బొబ్బిలి పట్టణ అభివృద్ధి అథారిటీ(బుడా) నుంచి రూ.60 లక్షలు మంజూరు చేయనున్నారు. ఈ నిధులతోనైనా పనులు పూర్తి చేయాలని పట్టణవాసులు కోరుతున్నారు. నడక దారి, బెంచీలు వంటివి ఏర్పాటు చేయడంతో పాటు రాణీమల్లమ్మదేవి చెరువును కూడా ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని కోరుతున్నారు.

రాణీమల్లమ్మ దేవీ పార్కులో అసంపూర్తిగా వాకింగ్ ట్రాక్

కోటి చెరువుకు రూ.40 లక్షలు

పట్టణంలో రాణీమల్లమ్మ చెరువు తర్వాత కీలకమైనది కోటి చెరువు. గతంలో ఎప్పుడూ ప్రతిపాదనలు చేయకపోవడంతో ఈ సారి బుడా నిధులు సుమారు రూ.40 లక్షలు కేటాయించారు. ప్రస్తుతం చెరువు చుట్టూ ఉన్న గట్లను పూర్తి స్థాయిలో వెడల్పు చేసి పలు రకాల మొక్కలు నాటాలి. విద్యుత్తు దీపాలను ఏర్పాటు చేసి ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలి.

ప్రతిపాదనలకే పరిమితం

అమృత్ పథకం కింద భైరవసాగరం అభివృద్ధికి గత ప్రభుత్వం రూ.కోటి నిధులు కేటాయించింది. 2019 ఎన్నికలకు ముందు హడావుడిగా పనులు ప్రారంభించారు. అనంతరం వదిలేశారు. భైరవసాగరం వద్ద ల్యాండ్ స్కేపింగ్, విద్యుదీకరణ, బోటు షికారు వంటి వసతులు కల్పించాలని ప్రతిపాదించారు. ఆయా పనులేవీ ముందుకు సాగలేదు. అవన్నీ ప్రతిపాదనలకే పరిమితమయ్యాయి. ఆయా నిధులు మురిగిపోయాయి. భైరవ సాగరాన్ని అభివృద్ధి చేస్తే పాతబొబ్బిలి, అమ్మిగారికోనేరుగట్టు, రాజానగర్, టీచర్స్ కాలనీలతో పాటు మండలంలోని పలు గ్రామాల ప్రజలకు ఎంతో సౌలభ్యంగా ఉంటుంది.

పక్కాగా అభివృద్ధి: బుడా నిధులతో చెరువులను పక్కాగా అభివృద్ధి చేస్తాం. వాకింగ్ ట్రాక్, రాణీమల్లమ్మ దేవి, కోటి చెరువులకు రూ.కోటి నిధులతో ప్రతిపాదనలు పంపాం. నా హయాంలో వాకింగ్ ట్రాక్ అభివృద్ధికి నిధులు కేటాయించలేదు. కల్వర్టులు, ఇతర అభివృద్ధి పనులు చేపట్టాం. భైరవసాగరం పనులు ప్రారంభించినా గుత్తేదారు చేపట్టలేదు. ప్రస్తుతం విడుదల చేసిన నిధులతో పనులు చేపడతాం. పట్టణాన్ని మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతాం. – ఎల్.రామలక్ష్మి, పుర కమిషనర్, బొబ్బిలి

తెరపై ఈనాడు

బొబ్బిలిలో.. ● లక్ష్మి: **ఇరుముడి** ● వాసవి: **విశ్వనాథ్ అండ్ సన్స్** ● టీబీఆర్ స్క్రీన్-1: **టాక్సిక్** ● టీబీఆర్ స్క్రీన్-2: **టాక్సిక్** – న్యూస్‌టుడే, బొబ్బిలి

రాజాంలో.. ● ఎస్‌వీసీ సీతారామా: **ఇరుముడి** ● ఎస్‌వీసీ సీతారామా మినీ: **విశ్వనాథ్ అండ్ సన్స్** ● ఎస్‌వీసీ అప్సర: **టాక్సిక్** – న్యూస్‌టుడే, రాజాం

కూరగాయల ధరలు

రాజాం రైతుబజారులో సోమవారం కూరగాయల ధరలు (కి.లో రూ.లలో).. ✦ టమాటా: 30 ✦ వంకాయలు: 30 ✦ దొండ: 42 ✦ బీర: 40 ✦ బెండ: 34 ✦ కాకర: 40 ✦ చిక్కుడు: 30 ✦ ఆనపకాయ (ఒకటి): 20 ✦ అరటి (జత): 20 ✦ మునగ: 55 ✦ ఉల్లి: 60 ✦ బంగాళదుంపలు: 20 ✦ అల్లం: 110/170 ✦ వెల్లుల్లి: 152 ✦ పచ్చిమిర్చి: 60 ✦ క్యాబేజీ: 45 ✦ క్యారెట్: 40 ✦ ముల్లంగి: 60. – న్యూస్‌టుడే, రాజాం

చక్కెర కర్మాగారం మూతపడకుండా చూడాలి

మంత్రి అచ్చెన్నాయుడుతో షుగర్ పరిరక్షణ సమితి ప్రతినిధులు

రేగిడి, న్యూస్‌టుడే: సంకిలి ఈఐడీ చక్కెర కర్మాగారం మూతపడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని షుగర్స్ పరిరక్షణ సమితి సభ్యులు నిమ్మాడలోని క్యాంపు కార్యాలయంలో వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును కోరారు. కర్మాగారం మూతపడటం వల్ల రైతులు, వ్యవసాయ కూలీలు, పరిశ్రమపై ఆధారపడి జీవించే కార్మికులు ఉపాధి కోల్పోతారని వివరించినట్లు చెప్పారు. దీనికి మంత్రి స్పందించి కర్మాగారం జీఎంతో చరవాణిలో మాట్లాడారని, సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారన్నారు. సమితి సభ్యులు కె.సురేష్, సీహెచ్.సంగంనాయుడు, సూర్యప్రకాష్ భుక్త పి.సింహాచలం, జి.కృష్ణ, కె.రమణ తదితరులు ఉన్నారు.

క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు..

విద్యార్థులకు దుస్తులు అందజేస్తున్న విశాఖ డెయిరీ డైరెక్టర్ సన్యాసినాయుడు

గుర్ల, న్యూస్‌టుడే: క్రమశిక్షణతో కూడిన చదువు ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్తుందని విశాఖ డెయిరీ డైరెక్టర్ వి.సన్యాసినాయుడు అన్నారు. సోమవారం గూడెం ప్రాథమిక పాఠశాలలో 60 మంది విద్యార్థులకు దాతలు రాకేష్, రాంబాబు, శంకరరావు సమకూర్చిన దుస్తులు, బూట్లని పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి వై.లక్ష్మణరావు, స్కూల్ కమిటీ ఛైర్మన్ బి.జయమ్మ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

పాతవి కూల్చరు.. ప్రమాదం తొలగదు

ఏ ఆపదా రాదని తల్లిదండ్రులు తమ పిల్లలకు ప్రభుత్వ బడికి పంపిస్తారు. కానీ కొన్ని చోట్ల భయం భయంగా బడికి పంపిస్తున్నారనడానికి మెంటాడ మండలంలోని పోరాం ఎంపీపీ పాఠశాల పరిసరాల్లో ఈ శిథిల భవనాలే నిదర్శనం. ఇక్కడ పోరాం జిల్లా, మండల పరిషత్తు పాఠశాలల విద్యార్థులు ఆటలాడుతుంటారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను ఎంఈవో-2 శివాజీ వర్మరాజు వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, మెంటాడ

కదలని మురుగు.. వదలని దోమలు

రామభద్రపురం మండలం నాయుడువలస పంచాయతీలోని పలు వీధి కాలువల్లో పూడిక పేరుకుపోయి మురుగు ముందుకు కదలడం లేదు. పంచాయతీ సిబ్బంది కాలువలను శుభ్రం చేయకపోవడంతో దోమలతో నిత్యం ఇబ్బందులు పడుతున్నామని బీసీ, ఎస్సీ కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటిముందు నుంచే కాలువల మురుగు వెళ్లడంతో దుర్వాసన భరించలేకపోతున్నామని చెబుతున్నారు. సమస్యను డిప్యూటీ ఎంపీడీవో వెంకటరమణ వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా కాలువలు శుభ్రం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, రామభద్రపురం

పైపులు ఇలా.. నీరు తాగేదెలా

రాజాం మండలం గురవాం సింగుపురం వీధిలో మురుగు కాలువలో తాగునీటి పైపులు దర్శనమిస్తున్నాయి. దీంతో నీరు కలుషితమై వ్యాధుల బారిన పడతామని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. రహదారులు తవ్వడంతో రాకపోకలు సాగించేందుకు అవకాశం లేక నానాఅవస్థలు పడుతున్నారు. విషయంపై రాజాం ఎంపీడీవో ఆనందరావు వద్ద ప్రస్తావించగా చర్యలు చేపడతామని తెలిపారు. – న్యూస్‌టుడే, రాజాం పట్టణం

తుప్పలతో తప్పని అవస్థలు



గంట్యాడ మండలం వసంత గ్రామంలోని ప్రధాన వీధులు, ఇళ్ల పరిసరాల్లో తుప్పలు పెరిగిపోవడంతో పాములు సంచరిస్తున్నాయి. పిల్లలు ఉదయం, సాయంత్రం వేళల్లో వీధుల్లో ఆటలాడటంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు. సమస్యను స్వర్ణగ్రామ కార్యదర్శి సూర్యనారాయణ వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

గుంత.. పూడ్చితే నిశ్చింత

రాజాం పట్టణంలోని శ్రీకాకుళం రోడ్డులో మరమ్మతులకు గురైన తాగునీటి పైపుల పునరుద్ధరణ పనులు శనివారం ప్రారంభించారు. ఈ పనులలో భాగంగా రాజాం-శ్రీకాకుళం ప్రధాన రహదారి పక్కన పెట్రోల్ బంకు వద్ద పెద్ద గుంత తవ్వి వదిలేశారు. ప్రమాదాలు జరిగే అవకాశముందని వాహన చోదకులు భయాందోళన చెందుతున్నారు. విషయంపై కమిషనర్ రామచంద్రరావు వద్ద ప్రస్తావించగా చర్యలు చేపడతామని తెలిపారు. – న్యూస్‌టుడే, రాజాం పట్టణం

జాతరను తలపిస్తున్న ఆర్టీసీ కాంప్లెక్స్

బస్సుల కోసం వేచి చూస్తున్న ప్రయాణికులు, విద్యార్థులు

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి ఆర్టీసీ కాంప్లెక్స్ సోమవారం జాతరను తలపించింది. కళాశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు విడిచిపెట్టాక విద్యార్థులు, ఉద్యోగులు, ప్రయాణికులు వారి గమ్యస్థానాలకు చేరుకునేందుకు బస్సులను ఆశ్రయించడంతో కాంప్లెక్స్ రద్దీగా కనిపించింది. సరిపడినన్ని బస్సులు లేక వీరంతా అవస్థలు పడుతున్నారు. బస్సులు పాయింట్ వద్దకు రాకుండానే సీట్ల కోసం పరుగులు తీస్తున్నారు. వీరికి సీఐ నారాయణరావు కౌన్సెలింగ్ నిర్వహించారు. బస్సు పాయింట్ వద్ద ఆగాక ఎక్కాలని సూచించారు. ఆర్టీసీ సిబ్బందికి కూడా సూచనలు చేశారు.

ఖోఖో పోటీల్లో ప్రతిభ

గుర్ల, న్యూస్‌టుడే: క్రీడాదినోత్సవం సందర్భంగా సోమవారం మండలంలోని కెల్లలో భాస్కర్, రాకేష్ మెమోరియల్ జిల్లాస్థాయి ఖోఖో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో బాలుర విభాగంలో కెల్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమస్థానం సాధించగా ద్వితీయ కంటోన్మెంటు ఉన్నత పాఠశాల విద్యార్థులు, తృతీయ స్థానాల్లో సంయుక్తంగా కస్పా, కుమిలి జట్లు నిలిచాయి. బాలికల విభాగంలో గరికివలస ప్రథమ, కెల్ల ద్వితీయ, జీసీ పెంట, పూల్‌బాగ్‌లు సంయుక్తంగా తృతీయ స్థానాల్లో నిలిచాయి. విజేతలకు చీపురుపల్లి డీఎస్పీ రాఘవులు, ఎస్సై నారాయణరావులు బహుమతులు అందజేశారు. కెల్ల ఉన్నత పాఠశాల పీడీ సత్యన్నారాయణను జిల్లా ఖోఖో అసోసియేషన్ అభినందించింది.

బహుమతులు అందుకున్న ఖోఖో విజేతలతో డీఎస్పీ, తదితరులు

జిల్లాస్థాయి జట్ల ఎంపిక

చీపురుపల్లి గ్రామీణం,న్యూస్‌టుడే: ఈ నెల మొదటి వారంలో రాష్ట్రస్థాయిలో జరగనున్న సబ్ జూనియర్స్, సీనియర్ విభాగాల్లో జిల్లా తరఫున పాల్గొనే బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుల ఎంపిక చీపురుపల్లి మండలం పేరిపి జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగింది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 160 మంది క్రీడాకారులు వచ్చారు. జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, కార్యదర్శి లక్ష్మణరావు, కోశాధికారి సింహాచలం, నిర్వాహక కార్యదర్శి బి.సతీష్ పర్యవేక్షణలో ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులను హెచ్‌ఎం సుధారాణి, బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు.

ఎంపికైన విద్యార్థులు

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్

రామభద్రపురం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రతినిధి రాజు డిమాండ్ చేశారు. విజయవాడలోని విద్యాభవన్ ఎదుట ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 2 నుంచి నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. రామభద్రపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ధర్నాకు సంబంధించిన కరపత్రాలను సోమవారం విడుదల చేశారు. ప్రతినిధులు శర్మ, ప్రభాకర్, రామారావు, లక్ష్మణ్, వెంకటి, అప్పలస్వామి నాయుడు, రామారావు పాల్గొన్నారు.

4న ప్రత్యేక వేషధారణ పోటీలు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: శ్రీ కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా ఈనెల 4న చీపురుపల్లిలోని ప్రజాపిత బ్రహ్మకుమారీస్ సేవాకేంద్రంలో ఉత్తమ శ్రీకృష్ణ, రాధ వేషధారణ పోటీలను నిర్వహించనున్నట్లు కేంద్రం ఇన్‌ఛార్జి బీకే శాంతి సోమవారం తెలిపారు. 0-5ఏళ్లలోపు చిన్నారులకు జూనియర్స్, 6-10ఏళ్లలోపు సీనియర్స్ విభాగాల్లో పోటీలు జరుగుతాయన్నారు. ఇందులో పాల్గొనేవారు ఈనెల 3న సాయంత్రం 5 గంటల్లోగా 83099 74599 చరవాణి నంబర్‌కు సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

బ్యాగు అప్పగింత

రాజాం, న్యూస్‌టుడే: తెర్లాం మండలం వెలగవలస గ్రామానికి చెందిన చుక్క పవన్‌కుమార్ విశాఖ వెళ్లేందుకు రాజాం ఆర్టీసీ కాంప్లెక్స్‌కు వచ్చారు. బ్యాగు ఉంచి మూత్రవిసర్జనకు వెళ్లి వచ్చేసరికి బ్యాగు కనిపించలేదు. దీనిపై రాజాం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు సీసీ పుటేజీని పరిశీలించి వేరే వ్యక్తి దొంగిలించినట్లు గుర్తించారు. అతని నుంచి బ్యాగును స్వాధీనం చేసుకుని బాధితుడికి అప్పగించినట్లు సీఐ డి.నవీన్ కుమార్ తెలిపారు.

యువత సేవల్లో భాగస్వాములు కావాలి

బొబ్బిలి, న్యూస్‌టుడే: యువత నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని రోటరీ క్లబ్ బొబ్బిలి అధ్యక్షుడు జేసీ రాజు పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ ఐటీఐలో సోమవారం 'రోటరాక్ట్ క్లబ్'ను ఏర్పాటు చేశారు. ఆదర్శంగా ఉంటామని ఎన్నికైన రోటరాక్ట్ క్లబ్ సభ్యులతో ప్రమాణం చేయించారు. జిల్లా ఛైర్ చంద్రకిశోర్, ప్రిన్సిపల్ రాజు, రోటరీ కార్యదర్శి కె.శివకాంత్, ఏటీవో త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలపై చర్యలు తీసుకోండి

గరివిడి, న్యూస్‌టుడే: మండలంలోని వెదుళ్లవలసలోని శ్మశానవాటిక భూములను ఆక్రమణలనుంచి పరిరక్షించాలని కోరుతూ భాజపా నేత మన్నెపురి శ్రీనివాసరావు సోమవారం గరివిడి ఉప తహసీల్దారు ఇందిరకు ఫిర్యాదు చేశారు. సుమారు అయిదు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న శ్మశానవాటిక భూమి దాదాపు ఎకరన్నర మేర ఆక్రమణకు గురైందని పేర్కొన్నారు.

మధుర గ్రామాల్లో కానరాని అభివృద్ధి

బాడంగి, న్యూస్‌టుడే: మధుర గ్రామాల్లో అభివృద్ధి కానరావడం లేదని బాడంగి మండల పీఏసీఎస్ ఛైర్మన్ ఎల్.సత్యం ఆరోపించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని అచ్చియ్యపేట, రామచంద్రాపురం, హరిజన పాల్తేరు, అల్లు పాల్తేరు, జి.కె.ఆర్.పురం ప్రజలు పంచాయతీల కోసం దరఖాస్తులు చేశారన్నారు. ఇంతవరకు ప్రభుత్వం నుంచి స్పందన లేదన్నారు.

ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని నిరసన

బాడంగి, న్యూస్‌టుడే: తమ సమస్యలను పరిష్కరించాలని బాడంగి ప్రభుత్వ ఆసుపత్రిలోని ఒప్పంద, పారా మెడికల్ ఉద్యోగులు సోమవారం నల్లరిబ్బన్లు ధరించి శాంతియుతంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, వంద శాతం గ్రాస్ వేతనం చెల్లించాలని, విధి నిర్వహణలో మరణించిన ఉద్యోగి కుటుంబానికి రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా అందించాలని కోరారు. సెప్టెంబరు 8 వరకు శాంతియుతంగా నిరసన చేపడతామని ప్రభుత్వం స్పందించకుంటే విధులు బహిష్కరిస్తామని తెలిపారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాగేశ్వరరావుకు వినతిపత్రం అందించారు.

నల్లరిబ్బన్లు ధరించి నిరసన తెలుపుతున్న ఒప్పంద ఉద్యోగులు

స్పందించారు.. పరిష్కరించారు..

స్పందనకు వందనం

రామభద్రపురంలో చెత్త తొలగిస్తున్న కార్మికులు

రామభద్రపురం, న్యూస్‌టుడే: రామభద్రపురం మేజర్ పంచాయతీలో సోమవారం ముమ్మరంగా పరిశుభ్రత పనులు చేపట్టారు. ఇక్కడి సమస్యలపై గతనెల 30న 'ఈనాడు'లో 'మేమున్నాం మీకుతోడుగా' శీర్షికతో ప్రచురించిన వార్తకు ఈవో శ్రీనివాసరావు స్పందించారు. పారిశుద్ధ్య కార్మికులతో కాలువల్లో మురుగు, వీధుల్లో చెత్తను తొలగించి డంపింగ్ యార్డుకు తరలించారు.

వ్యర్థాలు తరలించారు..

బాడంగి, న్యూస్‌టుడే: బాడంగి మండల కేంద్రంలో ఇంటింటి నుంచి సేకరించిన చెత్తను స్థానిక సీహెచ్‌సీ వెనుక పడేస్తున్నారు. ఈ సమస్యపై 'ఈనాడు'లో గతనెల 27న 'చెత్తకుప్పతో చింత' శీర్షికతో ప్రచురించిన కథనానికి ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో డి.వి.శ్రీలత స్పందించారు. వ్యర్థాలను వెంటనే తొలగించాలని పంచాయతీ కార్యదర్శి ధనుంజయ్‌ను ఆదేశించారు. ఆయన కార్మికులతో చెత్త తొలగించేలా చేశారు.

చేతిబోరుకు మరమ్మతులు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లిలోని వంగపల్లి పేటలో పాఠశాల పక్కన చేతిబోరు మరమ్మతులకు గురవడంపై స్థానికులు పడుతున్న అవస్థలపై 'బోరుమంటున్నా...పట్టించుకోరా' అనే శీర్షికతో 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఐ.రామకృష్ణ స్పందించి బోరు బాడీ విడి భాగాలన్నింటిని తొలగించి కొత్తవి ఏర్పాటు చేయించారు.

చెత్త తొలగింపు

రాజాం పట్టణం న్యూస్‌టుడే: పట్టణంలోని మార్కెట్ యార్డు ఎదురుగా చెత్తను పారబోస్తుండటంపై దుర్వాసనతో ప్రజలు పడుతున్న ఇబ్బందులపై ఈనాడు మేమున్నాం మీకు తోడుగాలో వార్త ప్రచురితమైంది. పురపాలిక అధికారులు స్పందించి చెత్తను తొలగించారు.

ఎట్టకేలకు శుభ్రత పనులు

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని సిరిపురం గ్రామంలో పేరుకుపోయిన వ్యర్థాలను పారిశుద్ధ్య సిబ్బంది ఎట్టకేలకు తొలగించారు. ఈ సమస్యల వల్ల గ్రామస్థులు పడుతున్న ఇక్కట్లపై గతనెల 10న 'ఈనాడు'లో 'మేమున్నాం మీకు తోడుగా'లో శీర్షికతో ప్రచురించిన వార్తకు సంబంధిత అధికారులు స్పందించి కార్మికులతో వ్యర్థాలు తొలగించారు.

(c) eenadu

విజయనగరం

•విజయనగరం •నెల్లిమర్ల • ఎస్.కోట

కూరగాయల ధరలు

సోమవారం రైతు బజార్లో ధరల వివరాలు (కిలో రూ.లలో).. ★ వంకాయలు (తెల్లవి): 42, (నల్లవి): 35 ★ టమాటా (దేశవాళీ): 22 ★ బెండ: 28 ★ కాకర: 35 ★ బీర: 38 ★ క్యాబేజీ: 32 ★ పొడుచిక్కుడు: 35 ★ బంగాళ: 30 ★ క్యారెట్: 42 ★ దొండ: 35 ★ బీట్‌రూట్: 45 ★ ఉల్లి: 49 ★ కాలీఫ్లవర్: 15 ★ గోరుచిక్కుడు: 36 ★ అల్లం: 150 ★ పచ్చిమిర్చి: 40 ★ వెల్లుల్లి: 170 ★ క్యాప్సికమ్: 65 ★ పొటల్స్: 60 ★ బీన్స్: 110 ★ ఆగాకర: (హైబ్రిడ్): 85, (దేశవాళీ): 140 – విజయనగరం వ్యవసాయ విభాగం

తెరపై ఈనాడు

● ఎస్వీఎస్ : జనముడి ●
శ్రీకృష్ణ : టాక్సిక్ ● లీలామహల్
పాల్ : టాక్సిక్ ● రంజని
స్క్రీన్-1 : టాక్సిక్ ● శివరంజని
స్క్రీన్-2 : జనముడి ● [illegible]
గీత : విశ్వనాథ్ అండ్ సన్స్ ●
హిమగిరి : జనముడి
– న్యూస్‌టుడే, కంటోన్మెంట్

పీజీఆర్ఎస్‌కు 23 వినతులు

అయ్యన్నపేట, న్యూస్‌టుడే: జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 35 వినతులు అందినట్లు ఎస్పీ ఏఆర్ దామోదర్ తెలిపారు. చట్టపరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. డీఎస్పీ, సీఐ కుమారస్వామి, ఎస్బీ సీఐ ఏవీ లీలారావు పాల్గొన్నారు.

అవయవదానంపై అవగాహన

అయ్యన్నపేట, న్యూస్‌టుడే: అవయవ దానంతో మరో ఎనిమిది మంది ప్రాణాలను కాపాడవచ్చని అఖిలభారత అవయవదాతల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షిణగం శివాజీ అన్నారు. సోమవారం నగరంలోని కంటోన్మెంట్ కాలనీలో అవగాహన సదస్సు నిర్వహించారు. సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం అధికారి కె.త్రినాథరావు, ఈవెనింగ్ క్లబ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ఆదినారాయణ పాల్గొన్నారు.

తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలి

మాట్లాడుతున్న న్యాయమూర్తి విజయచందర్

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: ప్రభుత్వం విద్యా విధానంలో పెను మార్పులు తీసుకొస్తోంది, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కొత్తవలస న్యాయస్థానం జూనియర్ సివిల్ జడ్జి ఎస్.విజయచందర్ అన్నారు. సోమవారం ఎల్.కోటలోని ఆదర్శ, కస్తూర్బా బాలికల విద్యాలయం, ఎస్సీ వసతి గృహాలను సందర్శించారు. విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, వంట గదులను పరిశీలించారు. విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా ఇంకా కష్టపడి చదవాలన్నారు. ఉన్నతమైన భావాలతో ఎదిగిన వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రతి రంగంలో మహిళల పాత్ర పెరగాలన్నారు. ప్రిన్సిపల్ ప్రకాశరావు, ప్రత్యేకాధికారిణి బి.ప్రవీణ, ఎంఈవోలు కూర్మారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని వినతి

విజయనగరం విద్యా విభాగం, ఉడాకాలనీ, న్యూస్‌టుడే: జాతీయ రహదారి (గ్రంపెట్ ఇంటర్‌చేంజ్), అల్లూరి సీతారామరాజు విమానాశ్రయానికి కలిపే స్టింగ్‌రోడ్డుకు ఇరువైపులా పది మీటర్ల సర్వీసు రోడ్లను ఏర్పాటు చేయాలని భోగాపురం మండలం గూడెపువలస, సవరవల్లి, ఎ.రావివలస గ్రామాలకు చెందిన రైతులు, భూయజమానులు కోరారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ పీజీఆర్ఎస్‌లో విన్నవించారు. భూసేకరణ తర్వాత, మిగిలిన తమ భూములకు రహదారి సౌకర్యం లేదని.. తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు.

దరఖాస్తు చేసుకో.. ధార పట్టుకో

న్యూస్‌టుడే- విజయనగరం పట్టణం

నగరం రోజురోజుకూ విస్తరిస్తోంది. ఇళ్లు, అపార్ట్‌మెంట్లు, వాణిజ్య సముదాయాలు కొత్తగా వెలుస్తున్నాయి. వీటికి నగరపాలిక కుళాయి కనెక్షన్ అవసరముంటుంది. ఎలా తీసుకోవాలో తెలియక చాలామంది ఇబ్బందులు పడుతుంటారు. కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటారు. కనెక్షన్ పొందడం సులువేనని అధికారులు చెబుతున్నారు. దరఖాస్తు విధానం గురించి ఇలా వివరించారు.

నగరపాలిక కుళాయి కనెక్షన్ పొందే విధానమిదీ..

ప్రక్రియ ఇలా..

★ కుళాయి కనెక్షన్ కావాల్సినవారు తమ పరిధిలోని స్వర్గవార్డు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలి. ★ ఆధార్‌కార్డు, సకాలంలో చెల్లించిన ఇంటిపన్ను రసీదు జతపర్చాలి. ★ అవసరమైన నగదు, రోడ్డు కటింగ్ ఎస్టిమేషన్ ఛార్జీలను సచివాలయాల సౌకర్యాల కల్పన కార్యదర్శులు అంచనా వేసి చెబుతారు. ★ సీసీ రోడ్డు, మట్టి రహదారులకు వేర్వేరు ఛార్జీలు ఉంటాయి. ★ బ్యాంకు డీడీ రూపంలో తీసి దరఖాస్తుతో పాటు ఇవ్వాల్సి ఉంటుంది. ★ ఎడ్యుకేషన్ కార్యదర్శి లాగిన్ ద్వారా ఎమినిటీస్, నగరపాలక సంస్థ గుమస్తా, ఏఈ, డీఈఈ, ఈఈ నుంచి కమిషనర్ లాగిన్‌కు దరఖాస్తు వెళ్తుంది. అక్కడ ప్రొసీడింగ్స్ అందజేస్తారు. తదుపరి కుళాయి 10 నుంచి 15 రోజుల వ్యవధిలోపు ఏర్పాటు చేస్తారు. ★ అపార్ట్‌మెంట్లకు అయితే ఎన్ని ప్లాట్లు ఉంటే అన్ని రూ.4 వేలు చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. ★ వ్యక్తిగత ఇళ్లకు బీపీఎల్, ఏపీఎల్ కాని, అపార్ట్‌మెంట్లు, వాణిజ్య సముదాయాలు ఇలా.. కేటగిరీ వారీగా రుసుములు ఉంటాయి.

అలకానంద కాలనీలో వీధి కుళాయి వద్ద నీరు పడుతున్న మహిళలు

రోడ్డు కటింగ్, పునరుద్ధరణ ఛార్జీలు..

★ సీసీ రోడ్డు కటింగ్‌కు మీటరుకు రూ.689 ★ బీటీ రోడ్డుకు రూ.361 ★ మట్టి రోడ్డుకు రూ.15 ★ సూపర్ వైజింగ్ ఛార్జీలు పనిలో 15 శాతం తప్పక వసూలు చేస్తారు.

అనధికార వసూళ్లపై ఫిర్యాదులు..

నగరపాలికలో గత ఆయిదేళ్లలో వాణిజ్య సముదాయాలకు బీపీఎల్, సాధారణ కుళాయి వేసినట్లు విమర్శలున్నాయి. రోడ్డు కటింగ్ ఛార్జీల పేరిట కొందరు సిబ్బంది అదనపు వసూళ్లు చేస్తున్నారని ఫిర్యాదులున్నాయి. మళ్లీ వాటిని పూడ్చకుండా వదిలేస్తుండడంతో గోతులు ఏర్పడుతున్నాయి. కొన్నిచోట్ల అనధికారిక కుళాయిలకు రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు వసూలు చేసినట్లు విమర్శలొచ్చాయి.

మంజూరు చేస్తున్నాం..: సచివాలయాల ద్వారా కొత్త కుళాయి కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి. పైపులైను ఉన్నచోట్ల మంజూరు చేస్తాం. ప్రస్తుతం రూ.6 వేలు విలువైన కుళాయిలను ఇస్తున్నాం. కుళాయి మంజూరు సాధ్యం కానప్పుడు ఏ కారణంతో ఇవ్వలేకపోతున్నదీ తెలియజేస్తాం. నగరంలో 28,430 వివిధ రకాల కుళాయిలున్నాయి. 15 వరకు దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. – బి.బాలస్వామి, కమిషనర్, నగరపాలక సంస్థ

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: సౌత్ జోన్ జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మహారాజా కళాశాల డిగ్రీ విద్యార్థులు సందీప్, ఎ.యశోద అర్హత సాధించారు. తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం వేదికగా నిర్వహించిన రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ప్రతిభ కనబర్చడంతో జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. సందీప్ 400, 200 మీటర్ల పరుగు, 4×400 మీటర్ల రిలే విభాగంలో ద్వితీయ, తృతీయస్థానాల్లో నిలిచాడు. యశోద 400 మీటర్ల హర్డిల్స్‌లో ద్వితీయస్థానం దక్కించుకుంది. ★ అమరావతి ఛాంపియన్‌షిప్-2026 వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో సత్య డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థినులు ఎ.యశస్వి, లావణ్య, బి.నీరజ బంగారు పతకాలు సాధించారు. సోమవారం ఆయా కళాశాలల సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

పోలీసుల సేవలు అభినందనీయం

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: విశ్రాంత జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. ఉద్యోగ విరమణ చేసిన పోలీసులకు సోమవారం తన కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు పలికారు. పోలీసు శాఖలో సుదీర్ఘకాలం అంకిత భావంతో సేవలందించడం అభినందనీయమన్నారు. ఉద్యోగ విరమణ చేసిన ఎ.రమణమూర్తి (ఎస్సై), ఎం.నరసింహరాజు (ఏఎస్సై), కె.గోపాలం (ఏఆర్ ఎస్సై), ఎ.మహేశ్వరరావు (ఏఆర్ హెచ్‌సీ), కె.నారాయణరావు (ఏఆర్ హెచ్‌సీ)లను సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. ఏఆర్ డీఎస్పీ కోటిరెడ్డి, ఎస్బీ సీఐ ఏవీ లీలారావు, ఆర్ఐ గోపాలనాయుడు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM)

విజయనగరం పట్టణం	80089 02900
విజయనగరం గ్రామీణం	80085 74317
ఎస్.కోట	80085 74326
నెల్లిమర్ల	85238 21749

?: నటరాజ్‌కాలనీ-2లో కాలువ నిర్మాణ పనులు మధ్యలో నిలిచిపోయాయి. మురుగు నిల్వ ఉంటోంది. ఇళ్లలో ఉండలేకపోతున్నాం. - **అనంత నారాయణ్** ● అక్కడ గ్రూపు ఇళ్లకు అండర్ గ్రౌండ్ విద్యుత్తు సరఫరా ఉంది. దాన్ని మార్చిన వెంటనే కాలువ నిర్మాణం ప్రారంభిస్తాం. - **సురేష్, ఏఈ**

?: కేఎల్‌పురం సాయిలలితానగర్‌లో కుక్కలు గుంపులుగా తిరుగుతున్నాయి. - **స్థానికులు** ● శస్త్ర చికిత్సలు చేయిస్తాం. - **కె.సాంబమూర్తి, ప్రజారోగ్య అధికారి**

?: నరసింహనగర్ ప్రాంతంలో మురుగు రోడ్డుపైనే ఉంటోంది. దోమల బెడద ఎక్కువగా ఉంది. - **వి.అప్పలనాయుడు, స్థానికుడు** ● సిబ్బందిని పంపించి, చర్యలు తీసుకుంటాం. - **కె.సాంబమూర్తి, ప్రజారోగ్య అధికారి**

?: కొత్తపేట కుమ్మరి వీధి దారి నుంచి వైఎస్సార్‌నగర్‌కు వెళ్లే వైపు దీపాలు వెలగడం లేదు. - **స్థానికులు** ● దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. - **స్రవంతి, ఏఈ**

– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

?: సుంకరిపేటలో వీధి దీపాలు పూర్తిస్థాయిలో వెలగడంలేదు. - **స్థానికులు** ● దీపాలు వెలిగేలా చూస్తాం. - **శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో** – విజయనగరం గ్రామీణం

?: జామిలోని పాఠశాల వద్ద కుళాయి నుంచి నీరు వృథాగా పోతోంది. - **పి.శ్రీనివాసరావు, స్థానికుడు** ● మరమ్మతులు చేపడతాం. - **ప్రసాదరావు, పంచాయతీ కార్యదర్శి** – న్యూస్‌టుడే, జామి

చెత్త సమస్య తీరింది

స్పందనకు వందనం

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: నగరంలోని ఆబాద్‌వీధి ఉర్దూ పాఠశాల నుంచి అంబటి సత్రం దారిలో చెత్త పేరుకుపోయింది. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఇక్కడి సమస్యను 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తీసుకొచ్చారు. విషయం ప్రజారోగ్య అధికారి కె.సాంబమూర్తికి వివరించగా.. స్పందించి చర్యలు తీసుకున్నారు. సిబ్బందితో పారిశుద్ధ్య పనులు చేయించారు.

రూ.3 లక్షలతో ట్యాంకు మరమ్మతులు

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలస గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఉన్న రక్షిత మంచినీటి పథకం ఓవర్‌హెడ్ ట్యాంకు మరమ్మతులకు గురైంది. దీనిపై ఆగస్టు 7న 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. ఎంపీడీవో ఎస్.రమణయ్య స్పందించి మరమ్మతులకు రూ.3 లక్షలు పంచాయతీ నిధులు కేటాయించగా పనులు జరుగుతున్నాయి.

పాడైన భవనం.. ఉండి ఏం ఉపయోగం

లక్కవరపుకోట మండలం గొల్జాం ప్రాథమిక పాఠశాల ఆవరణలో పాత భవనం భయాందోళనకు గురిచేస్తోంది. పూర్తిగా పాడైపోవడంతో కొన్నేళ్ల క్రితం నుంచే ఇక్కడ తరగతులు నిర్వహించడం నిలిపివేశారు. కానీ భవనాన్ని తొలగించకపోవడంతో ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతోందని చిన్నారుల తల్లిదండ్రులు భయపడుతున్నారు. సమస్యపై హెచ్‌ఎం పి.మహేశ్వరరావును వివరణ కోరగా.. తొలగించాలని అధికారులకు నివేదించామని తెలిపారు. – న్యూస్‌టుడే, లక్కవరపుకోట

దారంతా గుంతలు.. తప్పని అవస్థలు

డెంకాడ మండలం మోపాడ నుంచి కొండ రాజుపేట వైపు వెళ్లే రహదారి గోతులతో అధ్వానంగా దర్శనమిస్తోంది. వర్షం పడితే గుంతల్లో నీరు చేరి రహదారి కనిపించని పరిస్థితి ఏర్పడుతోందని వాహనచోదకులు ఆందోళన చెందుతున్నారు. నిత్యం ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తున్నామని.. అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సమస్యను పీఐయూ జేఈ సంతోషికుమారి దృష్టికి తీసుకువెళ్లగా.. పరిశీలించి రహదారి మరమ్మతులకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, డెంకాడ

రూ.లక్షల వ్యయం.. నిరుపయోగం

లక్కవరపుకోట మండలం గొల్జాం గ్రామంలో రూ.43.6 లక్షలతో సచివాలయ భవనాన్ని నిర్మించారు. పనులు పూర్తిచేసి సంబంధిత శాఖకు అప్పగించారు. ఏడాది కావస్తున్నా ప్రారంభానికి నోచుకోలేదు. అరకొర వసతులతో సామాజిక భవనంలో సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపి ప్రారంభిస్తే అవస్థలు తొలగుతాయని సిబ్బంది కోరుతున్నారు. దీనిపై పీఆర్ డీఈఈ స్వామినాయుడును వివరణ కోరగా.. ప్రారంభానికి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, లక్కవరపుకోట

నిరసనలతో హోరెత్తిన కలెక్టరేట్

కలెక్టరేట్ వద్ద బైఠాయించిన యువత

విజయనగరం బాబామెట్ట, ఉడాకాలనీ, అర్బన్, న్యూస్‌టుడే: పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలకు వయోపరిమితిని పెంచి.. 10 వేలు ఖాళీలతో నోటిఫికేషన్ ఇవ్వాలని అభ్యర్థులు డిమాండు చేశారు. సోమవారం కలెక్టరేట్‌కు ర్యాలీగా వచ్చి నిరసన తెలిపారు. రోడ్డుపై బైఠాయించారు. ★ రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఆ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు భాస్కరరావు, చిన జంపాలు ఆధ్వర్యంలో ఉన్నతాధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ★ పెండింగ్ డీఏ, సరెండర్ లీవు బకాయిలు చెల్లించాలని ఏపీ జేఏసీ అమరావతి ఆధ్వర్యంలో నాయకులు కలెక్టరేట్ ప్రాంగణంలో నిరసన తెలిపారు. కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతా బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు. ★ జీవో 21ను రద్దు చేయాలని జిల్లా పైడిమాంబ ఆటో కార్మిక సంఘం, ఏఐసీటీయూ అనుబంధ యూనియన్ల నాయకులు కనకారావు, అప్పలరాజు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణంతో ఉపాధి కోల్పోయామని ఆందోళన వ్యక్తం చేశారు. ★ మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, శానిటేషన్ వర్కర్లకు బకాయిలు చెల్లించి, గౌరవ వేతనాలు పెంచాలని ఆయా సంఘాల నాయకులు సుధారాణి, రామలక్ష్మీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.

రోడ్డుపై దుకాణాల తొలగింపు

అయ్యన్నపేట: ప్రధాన రహదారుల వెంబడి వ్యాపారాలు చేసుకునే దుకాణదారులు రోడ్డు మీదకు వస్తే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ సీఐ రాము హెచ్చరించారు. సోమవారం ఎంజీ రోడ్డులోని దుకాణాలను తొలగించారు. రహదారులపై వ్యాపారాలు చేయడం వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందన్నారు.

అభ్యుదయ కవి ఆరుద్ర

కంటోన్మెంట్: మహాకవి గురజాడ అప్పారావు, ఆరుద్ర ఇద్దరూ తెలుగు సాహిత్య చరిత్రలో వేర్వేరు కాలాలకు చెందినవారైనప్పటికీ బలమైన సాహిత్య, భావజాలపరమైన అనుబంధం ఉందని తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్షుడు సముద్రాల గురుప్రసాద్ పేర్కొన్నారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం గురజాడ గృహంలో ఆరుద్ర జయంతి నిర్వహించారు.

నాగాభరణం బహూకరణ

శృంగవరపుకోట: సీతారాంపురంలోని శ్రీ కాశీ విశాలాక్షి ఆలయానికి ధర్మవరం గ్రామానికి చెందిన కుసుమంచి నానాజీ, సంతోషికుమారి దంపతులు రూ.20 వేలు విలువైన నాగాభరణాన్ని ప్రధాన అర్చకుడు రమేష్‌శర్మకు అందజేశారు.

16 తాగునీటి బోర్లు ఏర్పాటు

వేపాడ, న్యూస్‌టుడే: డీసీఎంఎస్ నిధులతో ఛైర్మన్ గొంప కృష్ణ సారథ్యంలో మండలానికి 18 బోర్లు మంజూరయ్యాయి. వీటిలో 16 పూర్తిచేశామని ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ దేవి సోమవారం తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి

విజయనగరం అయ్యన్నపేట: పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల ఏపీజీఎల్ఐ సమస్యలు పరిష్కరించాలని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కె.జోగారావు కోరారు. సోమవారం ఏపీజీఎల్ఐ కార్యాలయాన్ని సందర్శించి ఏడీ జి.హైమావతికి వినతిపత్రం అందజేశారు.

డీఎస్పీగా పదోన్నతి

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: అలుగోలు గ్రామానికి చెందిన ఎన్.వెంకటరమణ ఇటీవల డీఎస్పీగా పదోన్నతి పొందారు. ఈ మేరకు ఆదివారం రాత్రి గ్రామంలో ఘన సన్మానించారు. వెంకటరమణ దంపతులను వైస్ ఎంపీపీ సారిక వైకుంఠం, గ్రామపెద్దలు పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు.

అర్జీల స్వీకరణ

విజయనగరం పట్టణం: నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికకు తొమ్మిది వినతులు వచ్చాయి. అకౌంట్స్ అధికారిణి రోజా వెంకటలక్ష్మీ వినతులు స్వీకరించారు.

ఉద్యోగ విరమణ సత్కారం

వెంకటేశ్వరరావును సత్కరిస్తున్న అధికారులు

విజయనగరం అర్బన్, నెల్లిమర్ల, న్యూస్‌టుడే: సేవలతోనే ఉద్యోగులకు గుర్తింపు లభిస్తుందని అధికారులు అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డి.వెంకటేశ్వరరావు ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా సోమవారం రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో అధికారులు ఘనంగా సన్మానించారు. ఇన్‌ఛార్జి డీఆర్వో అరుణకుమారి, ప్రత్యేక ఉపకలెక్టర్లు ఇ.మురళీ, ఆర్డీవోలు, తహసీల్దార్లు పాల్గొన్నారు. ★ నెల్లిమర్ల ప్రాంతానికి చెందిన సీకేఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మజ్జి సత్యనారాయణ ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో సత్యనారాయణ దంపతులను సత్కరించారు. జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి శివ్వాల తవిటినాయుడు, ఎంఈవోలు యు.సూర్యనారాయణమూర్తి, త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.

నెల్లిమర్ల: సత్యనారాయణ దంపతులను సన్మానిస్తున్న ఎంఈవోలు, అధ్యాపకులు

పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ ఎన్నిక

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: విజయనగరంలోని కె.ఎల్.పురం సిటీ చర్చిలో సోమవారం సిటీ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జాన్ మోజెస్, ఉపాధ్యక్షుడిగా గోపిశెట్టి మోజెస్, కార్యదర్శిగా జాషువా రాజ్, ఉపకార్యదర్శిగా సంతోష్‌కుమార్, కోశాధికారిగా కె.సునీల్ ఎన్నికయ్యారు. గౌరవ సలహాదారులుగా జామి డేనియల్, బాలక జాన్మార్, పాల్ శ్రీనివాసరావు వ్యవహరిస్తారని తెలిపారు.

దాతలు ముందుకురావడం గొప్పవిషయం

దాతలను సత్కరిస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయడానికి ముందుకొస్తున్న దాతల సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. మల్లివీడు రైల్వేస్టేషన్‌లో పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన టి.సుదర్శనరావు, లక్ష్మి దంపతులు మల్లివీడులోని నూకాంబిక ఆలయం సమీపంలో రూ.6 లక్షల వ్యయంతో సింహద్వారం నిర్మించారు. దీనిని ఎమ్మెల్యే చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. ◆ ఎల్.కోటలో ఎమ్మెల్యే ప్రజాదర్బార్ నిర్వహించారు. 52 వినతులు వచ్చాయి.

3 నుంచి ఇనాం భూముల్లో సర్వే

జామి, న్యూస్‌టుడే: జామి మండలం తాండ్రంగిలో ఇనాం భూముల రీసర్వేకు రెవెన్యూ యంత్రాంగం సన్నద్ధమవుతోంది. ఇక్కడ 1,400 ఎకరాలను రైతులు తరతరాలుగా సాగు చేస్తున్నారు. కానీ ఎలాంటి హక్కులు లేవు. చట్ట ప్రకారం మూడొంతుల్లో రెండొంతులు రైతులకు, ఒకవంతు ఇనాందారులకు ఇవ్వడానికి రెవెన్యూ యంత్రాంగం అప్పట్లో రికార్డు తయారుచేసింది. దానికి రైతులు అంగీకరించకపోవడంతో అధికారులు హైకోర్టుకు వెళ్లారు. ఇనాందారులకు ఒకొంతు, రైతులకు రెండొంతులు ఇవ్వాలని తీర్పు వెలువడింది. దీనిలో భాగంగా సర్వే సిబ్బంది ఇటీవల గ్రామ పెద్దలను కలిసి.. రీసర్వే నిర్వహించి నిబంధనల ప్రకారం హక్కులు కల్పిస్తామని, సహకరించాలని కోరారు. ఈ మేరకు సెప్టెంబర్ 3 నుంచి సర్వే నిర్వహించి రైతులకు హక్కులు కల్పిస్తామని తహసీల్దారు కృష్ణంరాజు సోమవారం తెలిపారు.

LIC 70th LIC వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఖాతాదారులకు విశేష సేవలు అందిస్తూ గత 70 సంవత్సరాలుగా మీ భవిష్యత్తు మా బాధ్యత అనే నినాదంతో ఎల్ఐసి ఆఫ్ ఇండియా 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మా D.O. ఎమ్. జగదీశ్వరరావు గార్కి, మా S. కోట బ్రాంచ్ అధికారులు, సిబ్బందికి నా సహ మిత్రులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు
మీ భవిష్యత్తు... మా బాధ్యత

GOGADA APPARAO
Chief Advisor 43469T
LIC Of India
S. Kota Branch VZM Cell: 9866245186

LIC 70వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
నెల్లిమర్ల నియోజకవర్గ ప్రజానికానికి, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, మా LIC అధికారులకు, కస్టమర్లకు, పట్టాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు LIC 70వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ...

D. కృష్ణ
Chairman Club Member, LIC of India
Insurance Advisor
Garividi Branch
Ph: 9441712256

స్పాట్ అడ్మిషన్లు / జాబ్ గ్యారంటీ గల పారామెడికల్ డిప్లొమా కోర్సులు
పారామెడికల్ కోర్సులు శిక్షణ పొందిన వెంటనే ఉద్యోగాలు, స్కాలర్‌షిప్‌తో ఉచిత శిక్షణ
మేనేజ్‌మెంట్ సీట్స్ తక్కువ ఫీజులకు ఇవ్వబడును.

DMLT	LAB TECHNICIAN
DANS	DIPLOMA ANAESTHESIA
DMST	OT ASST. (OPETATION THEATRE TECHNICIAN)
DRGA/ DMIT	RADIOLOGY (SCAN TECHNICIAN / X-RAY TECHNICIAN
DMPHA(Male) Health Asst. 2Years (Sanitary Inspector)	

అర్హత: ఇంటర్ పాస్ (అన్ని గ్రూపులు)
గమనిక: సర్టిఫికేట్స్ తీసుకొని తేదీ : 3-09-2026 నుండి 4-09-2026 లోపల జాయిన్ అగు అభ్యర్థులు రావలెను.
లక్ష్మీ స్కూల్ ఆఫ్ నర్సింగ్ RTO ఆఫీస్‌దగర కె.ఎల్.పురం, విజయనగరం, సెల్: 9440540314

పదవీ విరమణ శుభాకాంక్షలు

విధి నిర్వహణలో గత 38 సం॥లుగా బాధ్యతాయుతమైన సేవలందించి ఉద్యోగుల, కుటుంబ సభ్యులందరి ఆదరాభిమానములు సంపాదించుకొని తేది: (31-8-2026న) పదవీ విరమణ చేసిన శుభ సందర్భంగా మీరు నిండు నూరేళ్లు సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటూ...
తల్లి: దోకుల రామలక్ష్మీ W/o (లేటు) రామ్మూర్తి, మాజీ సర్పంచ్ సీతారాంపురం గ్రామం, ఎస్.కోట మండలం
తమ్ముళ్లు - మరదళ్లు
DPJ కుమార్, Principal, Govt. Jr. College, Araku - మాలిని
దోకుల రఘు, USA - నళిని
చెల్లెలు: నక్కా అనురాధ బావ: డా॥ నవాస్కీ రవికుమార్, MD General Medicine, VSP
కుమారుడు: ధరణీదర్, CANADA కోడలు: జాన్సి
కుమార్తె: నిహారిక అల్లుడు: కొట్నాన రఘురాం, CANADA
మనుమడు: ఆర్యన్
శ్రీమతి & శ్రీ దోకుల అచ్చెంనాయుడు - సునీత
Executive Engineer, APMSIDC & RTC
Visakhapatnam
మీ కుటుంబ సభ్యులు
గొల్లు సూర్యనారాయణ - సింహాచలం, Ex. APPSC Chairman
కొట్నాన రాధ - డా॥ రామారావు (లేటు)
కుబిరెడ్డి అప్పారావు - నళిని, Retd. Teacher
రంధి కృష్ణారావు - కుమారి, Retd. Teacher
డా॥ రంధి త్రినాధరావు - పార్వతి, శ్రీ సాయికృష్ణ హాస్పిటల్, ఎస్.కోట
కొల్లి అప్పలనాయుడు - సత్యవతి, Retd. Teacher
డా॥ రంధి తమ్మునాయుడు - పద్మావతి, Retd. AD, Mines
చొక్కాపు శ్రీనివాసరావు - జయశ్రీ
మెరుపుల అప్పలనాయుడు, HPCL - నాగమణి
కరక సింహాచలం - వెంకటస్వామి (లేటు)
దోకుల పార్వతి - (లేటు) నారాయణరావు
రంధి కృష్ణారావు - రమ
రంధి మురళి, Teacher - శ్యామల
పోతుల ఈశ్వరరావు Teacher - నాగమణి
దోకుల సత్యశ్రీనివాసరావు - భారతి
పప్పు కేశవరావు - ఉమా, APP, Judicial Dept.
వేచలపు అప్పలనాయుడు - లక్ష్మి
వేచలపు శివకుమార్ - ప్రసన్న
రెడ్డి కాళిదాసు - అమ్మన్నమ్మ
వేచలపు చిట్టినాయుడు - రేవతి
వేచలపు వెంకటరావు - మాలతి
గొర్లె వరలక్ష్మి - (లేటు) వెంకట్రావు
బండారు అప్పలనాయుడు - నాగమణి
కోరుపోలు వెంకటేష్ - లక్ష్మి, ప్రగతి పబ్లిక్ స్కూల్, కొటారుబిల్లి జంక్షన్
బి. వెంకటనాయుడు - భవాని, Engineer, Rly Dept.
బి. త్రిమూర్తులు - ఈశ్వరమ్మ, Advocate
వేమలి అంజనేయమ్మ - రామారావు (లేటు)
డా. ఆర్.వి.నారాయణ - రమ
దోకుల అచ్చెంనాయుడు - రాధ
తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు, శృంగవరపుకోట మండలం